WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ బుధవారం 21 మే 2025

సంపుటి: 15, సంచిక: 45, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## ప్రధానికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ ఎంపీ

విదేశాంగ విధానంపై ప్రపంచ దేశాలకు వివరణ బృందంలో తనను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు ప్రధాని మోడీకి కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ లేఖ



2

## జూన్ 1నుంచి రేషన్ షాపుల్లోనే బియ్యం పంపిణీ

డోర్ డెలివరీకి గుడ్‌బై చెప్పిన ప్రభుత్వం వృద్దులకు ఇంటి వద్దకే బియ్యం చేరవేత కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన నాదెండ్ల



2



## దర్యాప్తు సంస్థలకు
# ఫ్రీ హ్యాండ్

లిక్కర్ స్కామ్‌పై మాట్లాడకండి

రేషన్ స్థానంలో నగదు బదిలీపై చర్చ

పెరిగిన పంటల దిగుబడి, ధరలపై ప్రభావం

కేబినేట్ భేటీలో సీఎం చంద్రబాబు సూచన

**అమరావతి మే 20 (నిఘా న్యూస్):** రైతుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్‌లో రైతాంగ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది. రేషన్ స్థానంలో నగదు బదిలీపై చర్చ చేశారు. కేబినెట్ సమావేశంలో 45 నిమిషాలు వ్యవసాయరంగం, అన్నదాతల కష్టాలు, మార్కెటింగ్‌పై చర్చ జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వివిధ పంటల దిగుబడులు పెరిగాయని అధికారులు సీఎంకు వివరించారు. అంతర్జాతీయ పరిణామాలు, దేశవిదేశాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా వివిధ పంటల ధరలపై ప్రభావం పడినట్లు అధికారులు సీఎం చంద్రబాబుకు తెలిపారు. మిర్చి, పొగాకు, ఆక్వా, కోకో, చెరుకు, మామిడి వంటి పంట ఉత్పత్తుల ధరలు ..మిగతా 2లో

## కాళేశ్వరం అవకతవకలపై...
# కేసీఆర్‌కు నోటీసులు

మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో అన్నారం, సుందిళ్ల బ్యారేజీపై విచారణ

- జూన్ 5న కేసీఆర్ విచారణకు రావాలని కాళేశ్వరం కమిషన్ ఆదేశం
- 6న హరీష్ రావు, 9న ఈటెల హాజరు కోసం నోటీసులు
- ఇప్పటి వరకు జరిగిన విచారణలో కేసీఆర్ పేరే చెబుతున్నట్లు తెలిసింది
- ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ
- ఇప్పటివరకు ఏడు సార్లు కమిషన్ గడువును పెంచిన ప్రభుత్వం
- సుప్రీం మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పాటైన కమిషన్



కేసీఆర్ మంత్రివర్గంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు

**హైదరాబాద్ మే 20(నిఘా న్యూస్):** కాళేశ్వరం కమిషన్ దూకుడు పెంచింది. ఇంతకాలం అధికారులను విచారించిన కమిషన్ ఇప్పుడు ఇందులో కీలకంగా ఉన్ననేతలను విచారణకు పిలుస్తోంది. ఈ క్రమంలో భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు మాజీ మంత్రి హరీశ్‌రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌కూ జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ ..మిగతా 2లో

### దోషులను ... శిక్షించలేని విధంగా విచారణ

కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఫైర్

2

### నోటీసుల నేపథ్యంలో... కేసీఆర్‌ను కలిసిన హరీష్ రావు

## దేశానికి ట్రంప్ డీ ఫ్యాక్టో ప్రధానిగా!

మోదీ డీ ఆక్టివ్ ప్రధానిగా వ్యవహరిస్తున్నారు

అందాల భామల వెనుక ... సొల్లు కారుస్తున్న మంత్రులు అధికారులు విలేకరుల సమావేశంలో సిపిఐ నారాయణ





2

## నన్ను కాదని పదవులు తెచ్చుకుంటే...
# ఆళ్లగడ్డలో అడుగు పెట్టనివ్వను



నా కుటుంబానికి పార్టీకి అభిమానంగా ఉన్నోళ్లకే పదవులు

మినీ మహానాడులో భూమా అఖిలప్రియ వార్నింగ్

2



## కొడతానంటే... కొట్టించుకుని
# జైలుకు వెళ్ళండి

కానీ వారి పేర్లను ఏ పుస్తకంలోనైనా రాసి పెట్టండి

మీరు నమ్మండి అన్యాయం చేసిన వారికి సినిమా చూపిద్దాం

జగన్ టు ప్రభుత్వంలో కార్యకర్తలే నంబర్ వన్

వైసీపీ స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశమైన జగన్

**అమరావతి మే20 (నిఘా న్యూస్):** అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం అంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి కొడతానంటే కొట్టమనండి కానీ, మీరు ఏ పుస్తకంలోన్కైనా పేర్లు ..మిగతా 2లో

## పెంచిన జీతాలు
# తగ్గించిన ప్రభుత్వం



మినీ అంగన్‌వాడీల జీతాలు పునరుద్ధరించాలి

పెంచిన జీతాలు ఎలా తగ్గిస్తారో చెప్పాలి

సీఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

**హైదరాబాద్ మే 2 (నిఘా న్యూస్)::** మినీ అంగన్వాడీ కార్యకర్తలను అంగన్వాడీలుగా గుర్తించి పూర్తి జీతం చెల్లించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలుగా గుర్తించి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ..మిగతా 2లో



2

## బీజేపీలో ఈటల...
# బీఆర్ఎస్ కోవర్ట్

తెలంగాణను దొంగల దొడ్డిగా మార్చారు

నీటిని లిఫ్ట్ చేయడానికి కాదు క్యాష్ లిఫ్ట్ చేయ డానికే కాళేశ్వరం

కాళేశ్వరంలో అవినీతి వెలికి తీసే పనిలో కమిషన్

ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఘాటు వ్యాఖ్యలు

## పేదల ఖాతాల్లో డబ్బులు వేయడం
# కాంగ్రెస్ మోడల్

దోచి పెట్టడం బీజేపీ మోడల్ : రాహుల్

కర్ణాటకలో రెండేళ్ల కాంగ్రెస్ పాలన పూర్తి

బీజేపీపై రాహుల్ గాంధీ విమర్శలు

2



**బెంగళూరు మే 20 (నిఘా న్యూస్):** పేదల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేయటం కాంగ్రెస్ మోడల్ అయితే కొంతమంది ధనవంతులకు దేశసంపదను దోచిపెట్టడం బీజేపీ మోడల్ అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు అయిన సందర్భంగా హొసపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ..మిగతా 2లో

# కాళేశ్వరం అవకతవకలపై...
# కేసీఆర్‌కు నోటీసులు

మొదటి పేజీ తరువాయి...

జరుపుతున్న విషయం తెలిసిందే. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారిద్దరికీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పాటైన ఈ కమిషన్ నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు, ఇలా అందరినీ విచారించింది. ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే గడువు పొడిగించింది. దీనిప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్ గడువు పూర్తికావాలి. ఈ నెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలు చేశామని చెప్పిన నేపథ్యంలో. వీటిపై కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలనే నిర్ణయంతో కమిషన్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం నిర్మాణం వ్యవహారం లో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరు తో



ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలలపాటు అంటే జూల్కె 31 వరకు పొడిగిచింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్ఈలతో పాటు రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్ల రూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి, వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు- బహిరంగంగా విచారించింది. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ విచారణ చేసింది. ఈ ఏడాది పాటు సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు- తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా నివేదిక ఇస్తే బీఆర్ఎస్ తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావించిన కమిషన్, కేసీఆర్‌ను స్వయంగా విచారించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటలకు నోటీసులు పంపించింది. అయితే కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేక న్యాయపరంగా ఎదుర్కుంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.

## దోషులను ... శిక్షించలేని విధంగా విచారణ

**కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఫైర్**



న్యూఢిల్లీ మే 20 (నిఘా న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను పొడిగించి కాలయాపన చేస్తున్నట్టు బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విచారణకు గడువు పూర్తయినా, దానికి సంబంధించి ఎవరికైనా నిర్దిష్ట బాధ్యత కేటాయించకుండా, విచారణను నీరు కార్చుతున్నట్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే విచారణ గడువు పూర్తయినప్పటికీ, ప్రతి రోజూ కొందరు మాత్రమే విచారణకు హాజరయ్యేలా సమన్లు పంపుతూ, విచారణను నిర్దిష్టంగా కొనసాగించక గడువును మళ్లీ పొడిగిస్తోందని ఆయన విమర్శించారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వ్యాఖ్యానించారు. ఇలాంటివి గతంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాల విచారణలో కూడా జరిగాయని, దాన్ని నీరుగార్చడం వలన దోషులను శిక్షించలేని పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. ఇప్పుడు అదే పునరావృతమవుతోందని హెచ్చరించారు. కాళేశ్వరం విచారణ విషయంలో కూడా అదే పరిస్థితి దృష్టిలోకి వస్తోందని అన్నారు.

## నోటీసుల నేపథ్యంలో... కేసీఆర్‌ను కలిసిన హరీష్ రావు

గజ్వేల్ మే 20(నిఘా న్యూస్): కాళేశ్వరం విచారణ కమిషన్ నోటీసులు జారీచేసిన నేపథ్యంలో హుటాహుటిన హరీష్ రావు ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కలిసారు సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు కలిశారు. కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.

## ప్రధానికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ ఎంపీ

న్యూఢిల్లీ మే 20 (నిఘా న్యూస్): ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత విదేశాంగ విధానాన్ని ప్రపంచ దేశాలకు వివరించేందుకు తనను ఎంపిక చేయడంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ లేఖ రాశారు. భారత్‌కు ప్రాతినిధ్యం వహించే బాధ్యతను తనపై విశ్వాసంతో అప్పగించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. తన తార్కిక, భాషా పటిమకు అనుగుణంగా ప్రధాని మోదీ ఎంపిక ఉందని వ్యాఖ్యానించారు. విమర్శకులను తికమక పెట్టేలా ఉన్న ప్రధాని నిర్ణయం అత్యున్నత పాలనా ప్రమాణాలకు అనుగుణంగా ఉందనీ కితాబునిచ్చారు. దేశాన్ని బలోపేతం చేసేందుకు అన్ని వర్గాల వారిని కలుపుకుని వెళ్లాలన్న కృతనిశ్చయం ప్రధాని నిర్ణయంలో ప్రతిఫలిస్తోందని వ్యాఖ్యానించారు. సంక్లిష్ట ఆంగ్ల భాషలో లేఖ రాసిన శశి థరూర్ ప్రస్తుత పరిస్థితులను ప్రతిఫలించేలా పదజాలాన్ని ఎంచుకున్నట్టు వివరించారు. మిలిటరీ చర్యల తర్వాత భారత్ వ్యూహాత్మక అవసరాలను ప్రపంచ వేదికలపై వివరించేందుకు తనను, ఇతర ఎంపీలను మోదీ ఎంపిక చేశారని అన్నారు. స్వతంత్ర అభిప్రాయాలున్న వ్యక్తులకు ప్రాధాన్యం ఉంటుందన్న రాజకీయ సంకేతం కూడా ఇందులో ఇమిడి ఉందని తెలిపారు. దౌత్యపరంగానూ ఇది తగిన చర్యని అభిప్రాయపడ్డారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చర్యకు అదే స్థాయిలో సంక్లిష్ట భాషతో జవాబిచ్చానని శశిథరూర్ అన్నారు. భారత్ ఉద్దేశాలు, ఆందోళనను ప్రపంచ దేశాలు అర్థం చేసుకునేలా తన దౌత్య పరిజ్ఞానం, భాషా నైపుణ్యాలతో వెల్లడిస్తానని అన్నారు. వివిధ దేశాల వారికి చేరేలా భారత వాణిని తగిన రీతుల్లో వినిపిస్తానని మాటిచ్చారు. ఈ మిషన్ ఫలితం ఎలా ఉన్నప్పటికీ భారతదేశ ప్రయోజనాల కోసం కట్టుబడి ఉంటానని తెలిపారు. ఆంగ్ల భాషపై ఇంగ్లీష్ సాహిత్యవేత్తలతో సమానమైన పట్టున్న ఎంపీ శశి థరూర్ రాసిన ఈ లేఖ ప్రస్తుతం నెట్టింట పెద్ద చర్చకే దారి తీసింది. లేఖలోని పదజాలం, భావాల లోతు, అందులోని నిగూఢార్థాలను మెదడుకు ఎక్కించుకునేందుకు జనాలు విశ్వప్రయత్నం చేస్తున్నారు. తాము డిక్షనరీలు ముందేసుకుని కూర్చొని లేఖను చదువుతున్నామని కొందరు సెటైర్లు సైతం పేల్చారు.

## దర్యాప్తు సంస్థలకు ఫ్రీ హ్యాండ్

మొదటి పేజీ తరువాయి...

తగ్గడానికి గల కారణాలు వివరించారు. రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. వ్యవసాయ దిగుబడులు, గిట్టుబాటు ధరలు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ-%శ్రీ% ఏర్పాటు చేసింది. రైతులకు గిట్టుబాటు ధర దక్కేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీ నిరంతర పర్యవేక్షించనుంది. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని సీఎం చెప్పారు. ప్రధానంగా జగన్ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశంపై కేబినెట్‌లో ప్రస్తావనకు వచ్చింది. మద్యం కుంభకోణం దర్యాప్తులో ఎవరు మాట్లాడవద్దని.. అనవసరంగా మాట్లాడితే మరో రకంగా వెళ్తుందని మంత్రులకు సీఎం తెలిపారు. సిట్ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తోందని వాళ్ళ పని వాళ్ళని చూసుకోని వ్వాలన్నారు. మద్యం కుంభకోణంపై మాట్లాడితే ఇంకో రకంగా ఉంటుందని, అందుకని దర్యాప్తు సంస్థలకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలని సూచించారు. మద్యం కుంభకోణంపై పత్రికల్లో వచ్చిన వార్తలు చూసి ఎవరు మాట్లాడవద్దని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, ప్రజలు మనోభావాలపై వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చిద్దామని సీఎం అన్నారు. పంటలకు ఈ సారి ధరలు తగ్గాయని.. మానిటర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైజాగ్ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడటంపై మంత్రి స్వామిని సీఎం ప్రశ్నించారు. అలా జరగకుండా చూడాలని సీఎం కోరారు. రేషన్ సరఫరాకు ఎండీయూ వాహనాలను కేబినెట్ రద్దు చేసింది. వీటిపై తీసుకున్న రుణాలను ప్రభుత్వం చెల్లించి వాహనాల యజమానులకు ఇచ్చేయాలని నిర్ణయించింది. బియ్యం ఇచ్చే రోజు మినహా మిగతా రోజుల్లో వాళ్ళే వాడుకుంటున్నారని ఇకపై రేషన్ బియ్యం రేషన్ దుకాణాల్లోనే ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. వికలాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు ఇంటికి వెళ్ళి బియ్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ఈ వాహనాల ద్వారా బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని పలువురు మంత్రులు. సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రేషన్ స్థానంలో నగదు ఇస్తే ఎలా ఉంటుందనే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది. పొగాకు రైతుల సమస్యపై బ్లాక్ బర్లీ పొగాకుపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. ధరల నిర్ణయక కమిటీలో కొత్తగా మంత్రులు గొట్టిపాటి రవి, నిమ్మల రామానాయుడును సీఎం చేర్చారు. ప్రధానితో లోకేష్ భేటీ బాగా జరిగిందని ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శ్రీశైలంకు రద్దీ బాగా పెరిగిందని, ఆదాయంలో రెండవ స్థానంలో ఉందన్నారు. శ్రీశైలం ప్రాంతాన్ని బాగా అభివృద్ధి చేయాలని సీఎం తెలిపారు. అటవీ శాఖ అధికారులతో కూర్చొని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. టెంపుల్ టూరిజాన్ని కూడా డెవలప్ చేయాలని కేబినెట్ సమావేశంలో సీఎం వెల్లడిరచారు. రెవెన్యూ సమస్యలపై కూడా కేబినెట్‌లో ప్రస్తావించారు సీఎం. రెవెన్యూ సమస్యలు చాలా పరిష్కారం కావడం లేదన్నారు. ఎన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి అనేది మూడు నెలలకు ఒకసారి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. తల్లికి వందనం జూన్ నెలలో ఇవ్వాలని నిర్ణయించారు. స్కూల్ పున:ప్రారంభం అయ్యే రోజుకు ఇచ్చేయాలని స్పష్టం చేశారు.

## పేదల ఖాతాల్లో డబ్బులు వేయడం కాంగ్రెస్ మోడల్

మొదటి పేజీ తరువాయి...

రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష మంది పేదలకు భూయాజమాన్య పత్రాలు పంపిణీ చేశారు.

**'మీ డబ్బు మీ జేబుల్లోకి'**

ఎన్నికల్లో తాము ఐదు గ్యారంటీలు ఇస్తే అవి సాధ్యం కావని ప్రధాని మోదీ సహా బీజేపీ నేతలు అన్నారని రాహుల్‌గాంధీ దుయ్యబట్టారు. కానీ ఐదు గ్యారంటీలను అమలు చేసినట్లు చెప్పారు. కర్ణాటక పేదల బ్యాంకు ఖాతాలో డబ్బు వేస్తామని మేం చెప్పాం. నేడు వేల కోట్ల రూపాయలు నేరుగా మీ బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నాయి. ఈ డబ్బు, మీరు మీ పిల్లల విద్య కోసం, మీ ఆరోగ్యం కోసం ఉపయోగిస్తారు. ఇదే మేం కోరుకున్నాము మీ డబ్బు మీ జేబులోకి తిరిగి వస్తుందని తెలిపారు.

**'కర్ణాటక ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం'**

"మొత్తం డబ్బును పొందడానికి ప్రజలను ఎంపిక చేసుకోవాలని మాత్రమే బీజేపీ కోరుకుంటుంది. కానీ డబ్బు నేరుగా పేదలు, వెనుకబడినవారు, దళితులు, ఆదివాసీల జేబులకు వెళ్లాలని మేం కోరుకుంటున్నాం. మేం మీ జేబుల్లో డబ్బు వేసినప్పుడు, ఆ డబ్బు మార్కెట్‌లోకి వెళుతుంది. ఉత్పత్తి పెరుగుతుంది. కర్ణాటక ఆర్థిక వ్యవస్థ దాని నుంచి ప్రయోజనం పొందుతుందని రాహుల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సుర్జేవాలా, పార్టీ నాయకులు, మంత్రులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వ ఐదు పథకాలు**

అన్ని గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ (గృహ జ్యోతి), ప్రతి కుటుంబ మహిళా పెద్దకు నెలకు రూ. 2,000 సహాయం (గృహ లక్ష్మి), బీపీఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి అదనంగా 5 కిలోల బియ్యం (అన్న భాగ్య), నిరుద్యోగ గ్రాడ్యుయేట్ యువతకు ప్రతి నెలా రూ. 3,000, రెండేళ్లపాటు డిప్లొమా హోల్డర్లకు రూ. 1,500 (యువ నిధి),ప్రజా రవాణా బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం.

## నన్ను కాదని పదవులు తెచ్చుకుంటే...
# ఆళ్లగడ్డలో అడుగు పెట్టనివ్వను

నంద్యాల మే 20(నిఘా న్యూస్): మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సంచలన వ్యాఖ్యలు చేశారు.. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మినీ మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.. మాకు తెలియకుండా ఎవరైనా పదవులు తెచ్చుకుంటే వారిని నియోజకవర్గంలో కూడా అడుగుపెట్టనివ్వం అంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.. పదవులు ఇవ్వాలను కుంటే మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికి మాత్రమే ఇవ్వండి అని సూచించారు. లేకపోతే అసలు పని చేయని వాళ్లకి పదవులు ఇస్తే అది కరెక్ట్ కాదు అని హితవుచెప్పారు.. ఈ విషయం పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లనున్నట్టు వెల్లడిరచారు. పార్టీ కోసం, భూమా కుటుంబం కోసం పనిచేసిన వారికి తప్పకుండా పదవులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ. అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలోనే కాదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా విపక్షాలతో పాటు కొందరు సొంత పార్టీ నేతలను కూడా టార్గెట్ చేస్తూ భూమా అఖిల ప్రియ పలు సందర్భాల్లో సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే.ఇప్పుడు మినీ మహానాడు వేదికగానే అది కూడా పార్టీ నేతలపై భూమా అఖిలప్రియ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆళ్లగడ్డ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిపోయింది. మరోవైపు, మన దేశ సైనికులకు సంఫీభావంగా ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నేతృత్వంలో తిరంగా ర్యాలీ నిర్వహించిన విషయం విదితమే. ఈ సందర్భంగా పాకిస్తాన్ యుద్ధంలో అమరవీరుడైన తెలుగు జవాన్ మురళీ నాయక్‌కు అఖిల ప్రియ నివాళులు అర్పించారు. చాలా రోజుల తర్వాత జాతీయ జెండాను పట్టుకున్నానని ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్యే అఖిల ప్రియ తన ఐదు నెలల జీతాన్ని ఆర్మీకి విరాళంగా ప్రకటించిన విషయం విదితమే. ఇక, టీ-డీపీ మినీ మహానాడులో ఎమ్మెల్యే అఖిల ప్రియ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వర్కులను చేసుకొని 60 శాతం, 40 శాతం కమిషన్లు తీసుకుందామంటూ వైసీపీ నాయకులు రాయబారం పంపారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఈరోజు గెలిచామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో లాగా కాకుండా ప్రతి ఒక్క కార్యకర్తకు, ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తాం అని హామీ ఇచ్చారు. ఈ గెలుపు తనది కాదని, ప్రజల గెలుపు అని ఎమ్మెల్యే అఖిల ప్రియ చెప్పుకొచ్చిన విషయం విదితమే.

## పెంచిన జీతాలు తగ్గించిన ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

ఇప్పటికీ పెరిగిన జీతం ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఇచ్చిన జీవోను కాపీ కొట్టి రేవంత్ సర్కార్ ప్రచారం చేసుకున్నదని మండిపడ్డారు. మూడు నెలలు మాత్రమే పెంచిన జీతం ఇచ్చి గతేడాది కాలంగా వారిని పాత జీతానికే పని చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జీతాన్ని రూ.13,650 నుంచి తిరిగి రూ.7,800కి తగ్గించడం దారుణమని, బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమోనని ఎద్దేవా చేశారు. అన్నింటా తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజస మన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ రాశారు. జనవరి 2024 నుంచి 12 నెలలకు పెరిగిన జీతాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్‌చేశారు. అంగన్వాడీ కేంద్రాలుగా మారిన ప్రతీ చోట హెల్పర్లను నియమించాలన్నారు. మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే చెల్లించాలన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల కడుపు కొడుతున్నాదని మండిపడ్డారు. మే నెల జీతాన్ని 8 జిల్లాల్లో మాత్రమే ఇచ్చి మిగతా జిల్లాల వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదని, వారికి నిజమైన గౌరవం ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మినీ అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న మానసిక వేదన, వారి కుటుంబాలు ఎదుర్కొంటు-న్న ఇబ్బందుల గురించి మీ దృష్టికి తీసుకురాదలిచాను. రాష్ట్రవ్యాప్తంగా 3,989 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలున్నారు .వీరంతా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యంత పేదవర్గాలకు అంకిత భావంతో సేవలు అందిస్తున్నారు. మినీ అంగన్వాడీ కార్యకర్తల కష్టాలను గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 5న వారికి అంగన్వాడీలుగా పదోన్నతి కల్పిస్తూ జీవో జారీ చేసింది. అయితే, ఎన్నికల కోడ్ కారణంగా ఈ ఉత్తర్వులు అమలు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీతక్క మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తూ మొదటి సంతకం చేసిన సంగతి మీకు తెలిసే ఉంటుంది. 2023 డిసెంబర్ 15న ఇదే విషయంపై జీవో కూడా జారీ చేశారు. కానీ, అది గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో. దాన్నే తిరిగి కొత్తగా ప్రచారం కోసం విడుదల చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలలు అంగన్వాడీ పే గ్రేడ్‌లో రూ.13,650 జీతం చెల్లించిన ప్రభుత్వం, ఆ తర్వాత మినీ అంగన్వాడీ జీతం రూ.7,800కి తగ్గించి, 2025 ఏప్రిల్ వరకు అదే జీతం చెల్లించింది. ఈ విధంగా, మూడు నెలలు అంగన్వాడీలుగా గుర్తించి, తిరిగి సంవత్సర కాలం మినీ అంగన్వాడీ జీతాలతో పనిచేయించడంతో వీరి కుటుంబాలకు తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురిచేసింది.

## బిజెపిలో ఈటల.. బిఆర్ఎస్ కోవర్ట్

హైదరాబాద్ మే 20(నిఘా న్యూస్): రాజకీయ కక్షతో కాదు, కేవలం అవినీతి చెందిన బాధ్యులను వెలికితీసే ఉద్దేశంతోనే కాళేశ్వరంపై విచారణ జరుగుతోందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేసే పార్టీ కాంగ్రెస్‌లో వివక్షకు అవకాశం లేదు. వివేక్, వంశీలపై ఎలాంటి వివక్ష లేదని పేర్కొన్నారు. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జరుగుతున్న వివాదాల నేపథ్యంలో తాజాగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరంలో తప్పులు జరిగాయనే కారణంతోనే కమిషన్ కొంత సమయం తీసుకుని నివేదిక రూపొందించిందని ఆయన అన్నారు. కాళేశ్వరం విచారణలో కేసీఆర్, ఈటెల, హరీష్ రావులపై ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడం ముఖ్యమైన పరిణామంగా అభివర్ణించారు. వారు తప్పు చేయలేదంటే వివరణ ఇవ్వాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరంలో తప్పు జరిగిన విషయాన్ని కమిషన్ తేల్చిందని తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. విచారణ కమిషన్ శీలాన్ని శంకించాల్సిన అవసరం లేదు. సాంకేతిక సమాచారం కోసం ఆలస్యం జరిగిందని అన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే, శిక్ష తప్పదని. కేసీఆర్ అమెరికా పారిపోవాలని చూస్తున్నట్టున్నారని వ్యాఖ్యానించారు. అలాంటి పని చేయొద్దని, ప్రభాకర్ రావు వెళ్లినట్టు మీరు పోకండని హెచ్చరించారు. అలాగే కాళేశ్వరం నీటిని లిఫ్ట్ చేయడానికి కాదు, క్యాష్ లిఫ్టింగ్ చేయడానికే వాడుకున్నారు. తెలంగాణను దొంగల దొడ్డిగా మార్చారు అంటూ మండిపడ్డారు. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో ఒక్క పిల్లర్ అయినా కూలిందా కానీ కన్నెపల్లె పంపు హౌస్ ఎందుకు మునిగిందని నిలదీశారు.మరోవైపు ఈటెలపై కూడా సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. ఈటెలను బీజేపీలోకి కావాలనే పంపించారా కేసీఆర్. బీఆర్ఎస్ లో అక్రమాలు చేసిన తర్వాతే ఆయన పార్టీ మారారన్న అనుమానాలు ఉన్నాయి. ఇప్పుడు సీల్డ్ కవర్ కోసం వెయిటింగ్‌లో ఉన్నారని వ్యాఖ్యానించారు. అలాగే కిషన్ రెడ్డి లాంటి బానిసలతోనే దేశానికి నష్టం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసారు. దేశానికి ద్రోహం చేస్తున్న వాళ్ల పట్ల బీజేపీకి విధానం లేదని, రాహుల్ గాంధీ మీద మాట్లాడే అర్హత బీజేపీ నేతలకు లేదని ఆయన అన్నారు. బీజేపీ నేతలు ఎవరైనా దేశ స్వాతంత్రంలో పాల్గొన్నారా. అంటూ ప్రశ్నించారు. పాకిస్తాన్ కు సమాచారం ఇచ్చిన కేంద్ర మంత్రి దేశ ద్రోహి కాదా.. కిషన్ రెడ్డి నల్లి కుట్ల లెక్క ఉంటాడని ఘాటు వ్యాఖ్యలు చేసారు. బీజేపీ కాదు.. బూతు జనతా పార్టీ, నీఛాతి నీచమైన బాషా.. సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని.బిజెపి పార్టీపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర విమర్శలు చేశారు. బిజెపి అంటే. భారతీయ జనతా పార్టీ కాదని.. అది బూతు జనతా పార్టీ అని మండిపడ్డారు. బిజెపి సోషల్ మీడియా వాళ్లకు సిగ్గు, లజ్జ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గాంధీ భవన్ లో అద్దంకి మీడియాతో మాట్లాడుతూ 'బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నల్లికుట్లోడి లాగ కనిపిస్తాడు.కానీ ఇంత నీచపు సోషల్ మీడియా నడిపిస్తున్నాడు. వాళ్ల మీద కేసు పెడదామంటే ఒక్కరికి కూడా మొహం ఉండదు. నా పాత వీడియోలు తీసుకొచ్చి బుద్ధి లేకుండా ట్రోల్ చేస్తుందని దుయ్యబట్టారు. ప్రపంచంలో మూడు జెండర్స్ ఉన్నాయని బిజెపి వాళ్ళు ఏ జెండరో తేల్చుకోవాలని చురకలంటించారు. మీలాంటి బూతు భాష వాడే జాతి.. ఈ భూమి మీద ఎక్కడ లేదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ధ్వజమెత్తారు.

## జూన్ 1నుంచి... రేషన్ షాపుల్లోనే బియ్యం పంపిణీ

అమరావతి మే 20 (నిఘా న్యూస్): జూన్ ఒకటో తేదీ నుంచి చౌకధర దకాణాల ద్వారానే రేషన్ సరఫరా చేస్తామని, 66 ఏళ్ల పైబడిన వృద్ధులకు డోర్ డెలివరీ చేస్తాని ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారధితో కలిసి నాదెండ్ల మనోహర్ మీడియాకు వెల్లడిరచారు. 29 వేల చౌక దుకాణాల ద్వారా గతంలో బియ్యం సహా ఇతర సరకుల సరఫరా జరిగేది. గత వైకాపా ప్రభుత్వం ఎండీయూల పేరిట ఈ వ్యవస్థను నాశనం చేసింది. 9,260 మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్‌ల కోసం రూ.1860 కోట్లు వృథా చేశారు. లబ్ధిదారులు తమ ఇబ్బందులను ఎవరికీ చెప్పుకోలేక పోయారు. 30శాతం మందికి రేషన్ అందడం లేదని ఐవీఆర్ఎస్ సర్వేలో తేలింది. రేషన్ సరఫరాకు వాహనాలు వచ్చాక జవాబుదారీ తనం లేదు, సరకులు ఎటు వెళ్తున్నాయో తెలియదు. వందల సంఖ్యలో క్రిమినల్ కేసులు ఈ వాహనాల ఆపరేటర్‌లపై నమోదయ్యాయి. బియ్యం అక్రమ రవాణా కోసం ఓ గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసుకున్నారు. 29వేల దుకాణాలకు 9వేల వాహనాలు సరిపోతాయా దొంగలెక్కలు చూపి బియ్యం దారి మళ్లించారు. ఒక్కో వాహనానికి నెలకు రూ.27వేలు చొప్పున పౌరసరఫరాలశాఖ చెల్లిస్తోంది. చాలా అంశాలు పరిశీలించి వీటిని రద్దు చేయాలని నిర్ణయించాం. చౌక దుకాణాలు ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయి. జూన్ 1 నుంచి చౌక దుకాణాల ద్వారా మాత్రమే రేషన్ సరఫరా అవుతుంది.

## కొడతానంటే... కొట్టించుకుని జైలుకు వెళ్ళండి

మొదటి పేజీ తరువాయి...

రాసుకోండని అంటూ జగన్ హెచ్చరించారు. మీకు శిక్ష తప్పదన్నారు. వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమైన జగన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూటమి సర్కార్, అధికారులు, పోలీసులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది. కానీ, కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు. కేసులకు, జైళ్లకూ భయపడకూడదు.. అలా అయితేనే రాజకీయాలు చేయగలం. చంద్రబాబు చేస్తున్న రాజకీయాలు అలా ఉన్నాయి అని ఫైర్ అయ్యారు. ఇక, చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీచేస్తున్నాడని దుయ్యబట్టారు వైఎస్ జగన్. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. తిరువూరులో సంఖ్యాబలం లేని చోటకూడా టీడీపీ పోటీకి ప్రయత్నంచేస్తోంది.. మెజార్టీ వైసీపీ ఉందంటే ఎన్నికను ఆపుతున్నారు. పోలీసులు,వైసీపీ వాళ్లని అరెస్టు చేస్తున్నారు. టీడీపీ వాళ్లని రోడ్డుపై విడిచిపెడుతున్నారు.. కానీ, రేపు కచ్చితంగా వైసీపీకి కార్యకర్తే నంబర్ వన్ అని పేర్కొన్నారు. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి. కొడతానంటే కొట్టమనండి కానీ, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి మనకూ టైం వస్తుంది. అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం. రిటైర్డ్ అయిన వారిని కూడా లాక్కుని వస్తాం. దేశం విడిచిపెట్టి వెళ్లినా సరే రప్పిస్తాం. అన్యాయాలు చేసిన ఒక్కొక్కరికి సినిమాలు చూపిస్తాం అని హెచ్చరించారు. చంద్రబాబు నాటిన విత్తనాలు కచ్చితంగా ఈ పరిస్థితులకు దారితీస్తాయి. మహిళలు అని చూడకుండా నెలలతరబడి జైళ్లలో పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు వైఎస్ జగన్.

## దేశానికి ట్రంప్ డీ ఫ్యాక్టో ప్రధానిగా!

హైదరాబాద్ మే 20 (నిఘా న్యూస్): హైదరాబాద్ నగరం అంతా అందాల భామల చుట్టే తిరుగుతున్నదని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. రాష్ట్ర మంత్రులంతా అందాల భామల వెనుక సొల్లు కార్చుకుంటూ తిరుగుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ కార్యదర్శి సాంబశివరావుతో కలసి విలేకరులతో మాట్లాడుతూ భామల కోసం కోట్లల్లో ఖర్చుపెట్టేది సొల్లు కార్చుకోవడానికా అని ప్రశ్నించారు. ఇష్టం ఉన్నా లేకున్నా దేశ ప్రధాని మోదీనే అని.. కానీ ఆయన ప్రధానిలా ప్రవర్తించడం లేదని విమర్శించారు. దేశానికి ట్రంప్ డీ ఫ్యాక్టో ప్రధానిగా, మోదీ డీ ఆక్టివ్ ప్రధానిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మోదీ డీయాక్టివ్ ప్రధానిగా ఉండటం దురదృష్టకరమని చెప్పారు. దేశానికి ప్రధానికి మోదీయా లేక ట్రంప్ అని ప్రజలు చర్చించుకుంటున్నారని తెలిపారు.

## ఉప్పల్ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వండి

**పార్టీ పరిశీలకులు పారిజాత నరసింహారెడ్డిని కలిసిన సుర్వి మురళి గౌడ్**



**రామంతాపూర్, మే 20(నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరుతూ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిశీలకురాలు పారిజాత నర్సింహారెడ్డిని సుర్వి మురళి గౌడ్ మంగళవారం కలిశారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ స్థితిగతులపై చర్చించడం జరిగింది. అదేవిధంగా ప్రస్తుతం తాను ఉప్పల్ ఏ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నానని ఇప్పుడు తనకు ఏ బ్లాక్ అధ్యక్ష పదవి కేటాయించాలని బయోడేటా ఇవ్వడం జరిగింది. తనకు ఏ బ్లాక్ అధ్యక్ష పదవి ఇస్తే అధిష్టానం వర్గం చేపట్టే ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శాయ శక్తులకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఏ బ్లాక్ పరిధిలో పార్టీని మరింత పతిష్టం చేసేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడతానని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏ.శ్రీనివాస్ యాదవ్, రామంతపూర్ డివిజన్ ఇంచార్జ్ తవీడ బోయిన గిరిబాబు, యువజన కాంగ్రెస్ జాతీయ మాజీ కోఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాలకు ఆహ్వానం



**చిలుకానగర్, మే 20 (నిఘా న్యూస్):** చిలుకేశ్వర గుట్ట పైన ఉన్నటువంటి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 22వ తేదీ హనుమాన్ జయంతోత్సవాలు, తృతీయ వార్షికోత్సవ వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, సోదరుడు బండారు నీలంరెడ్డి లను ఆలయ ధర్మకర్త గుడి మధుసూదన్ రెడ్డి ఆహ్వాన పత్రిక అందజేసి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పల్లె నర్సింగ్ రావు, ఈరెల్లి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టంగుటూరి ప్రకాశం జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత**



**సికింద్రాబాద్, మే 20 (నిఘా న్యూస్):** జయంతి వేడుకల సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, టి,టి,యుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ప్రకాశం పంతులు ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితమిచ్చారు. ఆయన చూపించిన మార్గం మనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటుందన్నారు.

# నీళ్లు లేని ఫైరింజన్లు మాస్కులు లేని సిబ్బంది

**● బిఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష ● ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి**



**ముస్తాబాద్, మే 20(నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు, ఫైర్ ఇంజన్‌లో నీళ్లు ఉంటే గుల్జార్ హౌజ్ అగ్నిప్రమాదంలో ప్రాణ నష్టం తగ్గేదని. సిబ్బందికి సరైన మాస్కులు లేకపోవడం చేత వాళ్లు లోపలికి వెళ్లి బాధితులను కాపాడలేక పోయార న్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమేనని వాపోయారు. అందాల పోటీల మీద పెట్టిన శ్రద్ధ, ప్రజలను కాపాడాల్సిన మౌలిక సదుపాయల కల్పనపై శ్రద్ధ పెడితే బాగుంటుందన్నారు. 125 సంవత్సరాల నుంచి చార్మినార్ దగ్గర ఉంటున్న అగర్వాల్ కుటుంబంలో 17మంది చనిపోవడం హైదరాబాద్ చరిత్రలోనే విషాదకరమని బాధిత కుటుంబ సభ్యులకు రూ. 25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. గుల్జార్ హౌజ్ అగ్నిప్రమాద సంఘటన హైదరాబాద్ చరిత్రలోనే విషాదకరమని, పాతబస్తీ అత్యధిక జనసాంద్రత ఉన్న ప్రదేశం. ఏదైనా ప్రమాదం జరిగితే ఫైర్ ఇంజన్లు, అంబులెన్స్‌లు రావడానికి కూడా వీలు కాలేదని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా స్పందించాలని సూచించారు. రైతు భరోసా రాలె వడ్ల కొనుగోలు పూర్తి కాలే రైతుబంధు రాక, రుణమాఫీ కాక, రైతన్నలు దిగాలుగా ఉన్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. కానీ, 420హామీలను అమలు చేసే దాక కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేస్తామ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నేతన్నలు నిరాశగా ఉన్నారని, అలాగే పెన్షన్లు పెరగక, సకాలంలో రాక వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఎదురుచూపులు చూస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి అవుతారని వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా,మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు రాచమడుగు సంతోష్,గూడూరి భరత్, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మేంగని మనోహర్, మాజీ మండల కో ఆప్షన్ అన్వర్ ముక్క మల్లయ్య, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి,తాళ్ల రాజు, జహంగీర్, శేఖర్ చారి బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో వేగవంతంగా బైపాస్ రోడ్డు పనులు

**రూ.1.86 కోట్లతో చేపట్టిన బైపాస్ రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్**



**ఉప్పల్, మే 20 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితా రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ రహదారికి ప్రత్యామ్నాయంగా రూ. 1.86 కోట్ల నిధులతో బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్టుగా చెప్పారు. ఉప్పల్‌లోని సాయిబాబాకాలనీ నుంచి సూర్యనగర్ కాలనీ వరకు చేపట్టిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. మంగళవారం పనులను కార్పొరేటర్ రజితా రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఉప్పల్ డివిజన్‌లోని కాలనీవాసులతో పాటు ఇతరులకు సైతం సౌకర్యంగా ఉండే విధంగా బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు. సకాలంలో పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఈ మార్గం అందుబాటులోకి వస్తే మెట్రో క్యాష్ అండ్ క్యారీ నుంచి నేరుగా ఏషియన్ మాల్ వరకు రాకపోకలను సాగించవచ్చన్నారు. కార్యక్రమంలో ఈ.ఈ. హరిలాల్ ,డి.ఈ. వెనిల్ గౌడ్, ఏఈ మౌనిక, సాయిబాబా కాలనీ అధ్యక్షులు అంజి రెడ్డి, రత్నం, చంద్ర రెడ్డి, భిక్షపతి, సత్తి రెడ్డి, శామీర్పేట్ రాకేష్ రెడ్డి, శామీర్పేట్ బల్వంత్ రెడ్డి, శామీర్పేట్ హనుమంతు రెడ్డి, బొడిగె మల్లేష్, వీరప్ప, వీరయ్య, తిరుపతి, తుమ్మల రాజేందర్ రెడ్డి, సునీత, సల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రమోద, సువర్ణ , పీరాంబి, సుమలత, లావణ్య, సుజాత, స్వప్న, కవిత, లక్ష్మి, వసంత, జంగ రెడ్డి, లింగా రెడ్డి, వెంకటేష్, షమీర్పేట్ వినోద్ రెడ్డి, పూజల లక్ష్మణ్,ఉపేందర్, నరేందర్, మల్లేష్, అన్వర్ పాష, నాగూర్ పాష, మల్లికార్జున్, నర్సింహ రెడ్డి, వసంత కుమార్, డీసీఎం. శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, డీసీఎం వెంకటేష్,వెంకట్ రెడ్డి,కొండల్ రెడ్డి, నగేష్, పాల్గొన్నారు.



**కొండారెడ్డిపల్లి లో నూతన ఆంజనేయ స్వామి ఆలయ ప్రారంభహూత్సవంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి పై కాంగ్రెస్ జెండా ఎగిరి తీరుతుందని అందుకు యువజన కాంగ్రెస్ కష్టపడాలన్నారు.**

**- హబ్సిగూడ, మే 20 (నిఘా న్యూస్):**

## కార్మికుల నడ్డి విరిచే నాలుగు కోడ్లను రద్దు చేయండి : సిఐటియు




**వలిగొండ, మే 20 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకువచ్చిన నాలుగు కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చినాక కార్మికులు బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించ్చుకున్న 29చట్టాలను సవరణ లు చేస్తూ, వేతనాల కోడ్,పారిశ్రామిక సంబంధాల కోడ్, ఫ్యాక్టరీ చట్టం సామాజిక భద్రత కోడ్ ఈ నాలుగు కోడ్ ల ను తీసుకువచ్చి 29 చట్టాలను రద్దు చేస్తున్నారు. ఈ కోడ్ లకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కార్మిక లోకం ఉద్యమిస్తుందని అన్నారు. ఈ కోడులు అమలు జరిగితే కార్మికులు కనీస వేతనాన్ని అడిగి హక్కు లేకుండా పోతుందని అన్నారు. కార్మికుల పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం బదులుగా 12 గంటల పని విధానం వస్తుందని, అంతేకాకుండా సంఘం పెట్టుకునే హక్కు కూడా కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కోడులకు వ్యతిరేకంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పైళ్ల గణపతి రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ పుట్టక ముందుకే 18వ శతాబ్దంలో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం కరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేసేంత వరకు ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ నరసింహ,ఉ కుర్తి రాములు, ఎడవెల్లి ఎల్లమ్మ య్య, హమాలి కార్మిక సంఘం మండల అధ్యక్షులు. జన్ని జంగయ్య, నరసింహ వలయ్య, వీరస్వామి, అంజయ్య, తా ళ్ళ సత్తయ్య, లలిత, రేణుక, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహ ఆవిష్కరణ




**భువనగిరి, మే 20 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహ ఆవిష్కరణ, అమరుల కుటుంబాల ఆత్మీయ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడిన పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు.

## వలిగొండ తహసిల్దారుగా దశరథ



**వలిగొండ, మే 20 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల తహసిల్దారిగా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డి బదిలీపై వెళ్లారు. వలిగొండ నూతన తహసిల్దారుగా జి. దశరథ మంగళవారం తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ దశరథ మాట్లాడుతూ రైతుల కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేస్తానని అన్నారు. రాజకీయ నాయకులు వివిధ సంఘాల నాయకులు సహకరించాలని కోరారు.

## నీటి సరఫరా పనులను ప్రారంభించిన కార్పొరేటర్ హేమ



**సికింద్రాబాద్, మే 20 (నిఘా న్యూస్):** ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు సీతాఫల్మండి డివిజన్ బ్రాహ్మణ బస్తీలోని ఉజ్జయిని హైస్కూల్ వద్ద కార్పొరేటర్ సామల హేమ వాటర్ బోర్డ్ అధికారులు, టిఆర్ఎస్ నాయకులతో కలిసి వాటర్ పైప్ లైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 15 లక్షల రూపాయల వ్యయంతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పైప్ లైన్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రధాన బాధ్యత అని అన్నారు,నీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో బ్రాహ్మణ బస్తీలో మంచినీటి సరఫరా కోసం ఈ పనులు ప్రారంభించామని అన్నారు,ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ చొరవతో డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ నవ్య, నాయకులు కరాటే రాజు,రాజా సుందర్, శైలెందర్,రవీందర్ సాగర్, కృష్ణ ముదిరాజ్,అశోక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలి

**● వలిగొండ ఏపీఓ కార్యాలయం ముందు ధర్నా**
**● వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి**



**వలిగొండ, మే 20(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలోని ఏపీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి,జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బడ్జెట్లో వేల కోట్ల రూపాయలను కేటాయిస్తున్నామని గొప్ప ప్రచారాలు చేసుకుంటూ మరోవైపు కూలీలకు కనీస సౌకర్యాలు అందలేని పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. పనిచేస్తున్న కూలీలకు పే స్లిప్పులు ఇవ్వడం లేదని దీనిద్వారా కూలీలకు ప్రభుత్వం నిర్ణయించిన కూలీతోపాటు వారు ఎంత పని చేశారో అర్థం కాని పరిస్థితి ఏర్పడ్డాయని వెంటనే పే స్లిప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలీల పని ప్రదేశంలో మంచినీరు, నీడకు టెంటు అందుబాటులో లేదని దీని ద్వారా కూలీలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పని ప్రదేశాల్లో మంచినీరు టెంటు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని మండల కేంద్రంతో పాటు అనేక గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ లేక కూలీలకు పనులు కల్పించలేని పరిస్థితి ఏర్పడ్డాయని దీంతో కూలీలు పనులు కోల్పోతున్నారని వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. చేసిన పనికి అదనంగా ఎండాకాలంలో ఇచ్చే సమ్మర్ అలవెన్స్ రద్దు చేయడం జరిగిందని వెంటనే పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పని చేస్తున్న కూలీలకు ప్రమాదవశాత్తు గాయాలు జరిగితే తక్షణ ఉచిత వైద్యాన్ని అందించాలని, ప్రమాదంలో చనిపోయిన వారికి 10లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, కూలీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏపీఓ టీ.పరుశురాములకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ ధర్నాలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు వేముల లక్ష్మయ్య, మీసాల పోశయ్య, కిన్నెర యాదయ్య, ఐద్వా మండల కార్యదర్శి బూడిద మనమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, కూలీలు షేక్ కరీం, బంగారు బుచ్చయ్య, వీసం అంజయ్య, కందుకూరి బుచ్చయ్య,మీసాల ఎట్టమ్మ, ఐతరాజు బుచ్చయ్య, లోతుమల్ల వనజ, సిర్పంగి సత్తమ్మ,మీసాల జ్యోతి, మాడుగుల లింగమ్మ,హంసమ్మ,పూలమ్మ, ఈశ్వరమ్మ, కొండ భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.




హిమాయత్ నగర్ మండల కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

- అంబర్‌పేట, మే 20(నిఘా న్యూస్):

## సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తాం



**విశాఖపట్నం, మే 20 (నిఘా న్యూస్):** సమస్యల పరిష్కారం కోసమే మహానాడు నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. ఈనెల 27 నుంచి కడప జిల్లాలో జరగనున్న మహానాడుకు ముందు విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఈ మినీ మహానాడు మంగళవారం ఘనంగా జరిగింది. నియోజకవర్గ ఇన్చార్జ్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలను త్వరలో అమలు చేయనున్నట్లు తెలిపారు.

## పవర్ బోర్ల మరమ్మతు చేయాలి

### కార్పొరేటర్ మేకల సునీత యాదవ్



**మల్కాజిగిరి, మే 20 (నిఘా న్యూస్):** గౌతం నగర్ పలు బస్తీలు, కాలనీలలో పాడై పోయిన పవర్ బోర్లకు మరమ్మతులు పూర్తి చేయాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ కోరారు. మంగళవారం ఆమె, జలమండలి మేనేజర్ సునీల్ కుమార్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పాడై పోయిన పవర్ బోర్లు ఉన్నాయని, వెంటనే వాటిని రిపేర్ చేయించాలన్నారు. అదే విధంగా డివిజన్ పరిధి లోని వివిధ కాలనీలు, బస్తీల లో భూగర్భ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం చేపట్టి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని కార్పొరేటర్ సునీత యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలి

- ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26వేలు, 10వేల పెన్షన్ చెల్లించాలి
- తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం.రేవతి



**మల్కాజ్గిరి, మే 20 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ,ఇది అమలైతే కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు కోల్పోయి, బిక్షాటనకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడు తుందని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి అన్నారు. మంగళవారం కుషాయిగూడ మార్కెట్ ఆవరణలో దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు కనీస స్థిర వేతనం రూ.26వేలు ఇవ్వాలని, వారిని 3వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ వంటి హక్కులను కల్పించాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ అమలు అవుతే రోజుకు 12 గంటల పని వేళలు విధించే ప్రమాదం ఉందని, కార్మిక హక్కులు హరించుకు పోతాయని ఆమె హెచ్చరించారు. అలాగే, ఎన్ఆర్‌హెచ్ఎం స్కీమ్‌కు కేటాయించే బడ్జెట్ పెంచాలని కోరారు. ఈ డిమాండ్లు నెరవేరక పోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్వేతా, అన్నపూర్ణ, స్వర్ణ, అనురాధ, భవాని తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు స్వయం ఉపాధి కల్పననే ప్రభుత్వ ధ్యేయం

- మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం చర్యలు
- మైనారిటీ మహిళలకు 200 కుట్టు మిషన్ల పంపిణీ
- పిఎస్‌సి చైర్మన్ అరికెపూడి గాంధీ




**శేరిలింగంపల్లి, మే 20 (నిఘా న్యూస్):** ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా కార్యక్రమంలో భాగంగా మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఉచితంగా 200మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల ను కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ , రాగం నాగేందర్ యాదవ్ , నార్నె శ్రీనివాస రావు, మంజుల రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ నవీన్ కుమార్ రెడ్డితో కలిసి 200మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్లను అందచేసిన పిఎస్‌సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా పథకం కింద మైనార్టీ సోదరీమణులకు ఉచితంగా 200 మందికి కుట్టు మిషన్లు అందచేయడం చాలా సంతోషకరమైన రోజు అని ,పేద మహిళల జీవితాలలో వెలుగులు నింపిన రోజు అని,మహిళలు ఆర్థికంగా ఎదగడానికి గొప్ప అవకాశంను ప్రభుత్వం కలిపించింది అని, మహిళలు తమ స్వంత కాళ్ళపై నిలబడి కుటుంబ పోషణకు చేదోడు వాదోడుగా ఉండదుకు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని, మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టింది ఒక తెలంగాణ ప్రభుత్వమే అని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ప్రతి ఇంట్లో ఆడబిడ్డ పెండ్లికి భరోసా కల్పిస్తున్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ కుట్టు మిషన్లు ఎంతగానో ఉపయోగపడతాయి అని, మహిళలను అన్ని రంగాల్లో ముందు నిలిచేలా చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ రీజినల్ ఆఫీసర్ కులకర్ణి, ఏజీఎం పాసరి, షాజియా బేగం, నజియా బేగం మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవా రత్న, దళిత రత్న అవార్డుల పంపిణీ



**సికింద్రాబాద్, మే 20 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవా రత్న, దళిత రత్న అవార్డుల ప్రధానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సామాజిక సేవా రత్న అవార్డును అందుకున్న ఎమ్మార్పీఎస్ ఫౌండర్ మాదిగ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు, రాష్ట్ర ఆద్యక్షురాలిగా తెలంగాణ మహాజన మహిళ సమాఖ్య వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలుగా మాదిగ జాతి హక్కులు సాధించిన ఒక మహిళగా జైలు జీవితం అనుభవించి పద్నాలుగు ఏండ్లు కొత్తగూడెం,ఖమ్మం జిల్లా కోర్టుకు తార్నాక నుండి అక్కడకు వెళ్ళి కోర్టుకు హాజరు అయిన నేను పాలడుగు మేరీ మాదిగగా నరక యాతన అనుభవించానని ఆవేదన వ్యక్తపరిచారు. నన్ను నాతో దండోరా ఉద్యమములో పాల్గొన్న యాతకుల రాణి మాదిగ పాల్వంచ పొట్ట పెంజర సృజన మాదిగ ఉద్యమ వీర వనితలకు దండోరా ఉద్యమాల్లో ఎమ్మార్పీఎస్ ఉద్యమాల్లో పాల్గొన్న నాయకురాలు దేవని సుగుణ మాదిగ కందుల ధన లక్ష్మీ తదితరులు జాతి కోసం సామాజిక సేవా కార్యక్రమాలను ఉద్యమాల పోరాట త్యాగాలను గుర్తించి రాష్ట్ర స్థాయి సేవరత్న అవార్డు ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తపరిచారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మెన్‌గా నియమించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ముగ్గురు సెల్ ఫోన్ దొంగల అరెస్ట్



**నల్లకుంట, మే 20(నిఘా న్యూస్):** సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతూ తప్పించుకు తిరుగుతున్న ముగ్గురు యువకులను నల్లకుంట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వారి నుంచి ఒక హీరో ప్యాషన్ ప్రొ మోటార్ బైక్, ఒక వివో వై22 మొబైల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం నల్లకుంట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఓయూ ఏసీపీ జగన్ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. నల్లకుంటకు చెందిన ఓ వ్యక్తి ఈ నెల 19వ తేదీ రాత్రి 12 గంటల సమయంలో శివం రోడ్డు యాక్సెస్ బ్యాంకు వద్ద ఉన్న పాన్ షాపుకు వచ్చి పాన్ తీసుకొని ఇంటికి వెళుతున్నాడు. ఇది గమనించిన ముగ్గురు యువకులు అతని చేతిలో ఉన్న మొబైల్ ను లాక్కుని బైక్ పై అక్కడి నుండి పారిపోయారు. ఈ విషయమై బాధితుడు వెంటనే నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఫిర్యాదు స్వీకరించిన క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరా ఫుటేజీ లను పరిశీలించి, విశ్వసనీయ సమాచారంతో మంగళవారం ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఒకరు అంబర్ పేట పోచమ్మబస్తీలో నివాసముంటున్న కర్ణాటక, రాయిచూర్ జిల్లా జుకూరు చెందిన ప్రనేష్(22)గా గుర్తించారు. ఇతను గార్బేజీ వెహికిల్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. రెండో వ్యక్తి బతుకమ్మకుంట, రామకృష్ణహట్స్ లో నివాసముండే చిగుర్ల యాదగిరి కుమారుడు చిగుర్ల సురేష్(20), ఇతను కూడా జీహెచ్ఎంసీ చెత్తను సేకరించే ఆటో డ్రైవర్. మూడో వ్యక్తి అరుణ్ కుమార్ (20). ఇతను బాగ్ అంబర్ పేట బుర్జుగల్లీలో నివాసముంటున్నాడు. ముగ్గురు కూడా చెత్తను ఏరుకునే, తరలించే పనులు చేస్తుంటారు. వీరికి మద్యం తాగడం, సినిమాలు చూడడం, హోటళ్లలో భోజనం చేయడం వంటి అలవాట్లను అలవర్చుకున్నారు. ఈ అలవాట్లకు వారు చేసే పని ద్వారా వచ్చే డబ్బు సరిపోవడం లేదు. దీంతో సెల్ ఫోన్ దొంగతనాలు చేయడం మొదలుపెట్టారు. దొంగిలించిన సెల్ ఫోన్లను విక్రయించి వచ్చిన డబ్బుతో తమ అలవాట్లను తీర్చుకొనేవారు. ముగ్గురిలో రెండో వ్యక్తి చిగుర్ల సురేష్, 2022లో అంబర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో కూ డా ఇలాంటి సెల్ ఫోన్ దొంగతనానికి పాల్పడినట్లు ఏసిపి తెలిపారు.



## రోడ్డు విస్తరణలో బాధితులకు న్యాయం చేస్తాం

### అల్వాల్ కార్పొరేటర్ శాంతి రెడ్డి

**అల్వాల్, మే 20 (నిఘా న్యూస్):** రోడ్డు విస్తరణలో బాధితులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటానని అల్వాల్ కార్పొరేటర్ శాంతి రెడ్డి అన్నారు. మంగళవారం రాజీవ్ రహదారిపై ప్యారడైజ్ జంక్షన్ నుండి శామీర్పేట ఓ ఆర్ ఆర్ జంక్షన్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ కోసం భూసేకరణ, పునరా వాస కల్పనకై ప్రజాభిసేకరణ కోసం మూడవ గ్రామసభ ఐటిఐ గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ గ్రామ సభలో స్థానిక కార్పొరే టర్ శాంతి రెడ్డి, అడిషనల్ కలెక్టర్ హరిప్రియ, ఓఎస్డి, హెచ్ఎండిఏ అధికారి మనోహర్, ఆర్డీఓ శ్యాంప్రసాద్, సూపర్డెంట్ విజయ్,అసిస్టెంట్ ఎమ్మార్వో పృథ్వి పాల్గొన్నారు. ఈ గ్రామ సభలో చట్ట ప్రకారం నిర్వహి స్తున్న భూసేకరణ, పునరావాసం కోసం ప్రతి ఒక్కరి అభిప్రాయాలను విన్నవించుకోవాలని, సమగ్రమైన సమాచారం అధికారులకు ఇవ్వాలని అప్పుడే ప్రభుత్వం నుండి రావలసిన సహాయ సహకారాలు నష్టపరిహారాలు అందుతాయని వారు తెలిపారు. ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా మీ అభిప్రాయాలను పై అధికారులకు విన్నవించి తోడ్పాటు అందజేస్తామ న్నారు. ఈ సందర్భంగా రాజీవ్ రహదారి ప్రాపర్టీ జేఏసీ నాయకులు అధికారులకు వినతి పత్రం సమర్పించారు. రోడ్డు వెడల్పు తగ్గించాలని,తమకు సరియైన నష్టపరిహారం అందజేయాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించాలని కమిషనర్‌కి వినతి

**మహేశ్వరం, మే 20(నిఘా న్యూస్):** తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల 3వ వార్డు కొంగర కుర్దు ఎస్సి బస్తీలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నందున కొత్త బోరు వేసి సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని రోజులుగా నీటి సరఫరా లేక పోవడంతో ప్రజలు తీవ్ర తాగు నీటి సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. దీనిపై స్పందించిన కమిషనర్ బస్తీలో కొత్త బోరు వేసి నీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కమిషనర్‌కి కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలియజేసారు. కమిషనర్‌ని కలిసిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోధ పాండురంగా రెడ్డి, మాజీ ఎంపీటీసీ మునగని రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు కోటగళ్ల రంజిత్ కుమార్,గోనమోని బాల్ రాజ్, శివగళ్ల యాదయ్య, లింగం శ్రీనివాస్, బుసనగారి స్వామి, బ్యాగరి దర్శన్ పలువురు పాల్గొన్నారు.



# వైభవంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ

### హాజరైన పిఎస్‌సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, మే20 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన, శ్రీ రేణుకా ఎల్లమ్మ జమదగ్ని వివాహ మహోత్సవం కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్, గణేష్ ముదిరాజుతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేసిన పిఎస్‌సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్, చింతల రాజు, శివరాత్రి బిక్షపతి, శివరాత్రి మల్లేష్, పల్లపు యాదయ్య, ఇరగదిండ్ల నర్సింలు, ఇరుగదిల్ల రవి, పల్లపు మధుకర్, కుంచం రమేష్, పల్లపు వీరయ్య, ఇరుగ దిండ్ల శేఖర్, ఇరు గదిండ్ల నాగరాజు, ఇరుగ దిండ్ల పరశురాం, ఇరగ దిండ్ల యాదగిరి, వరి కుప్పల కృష్ణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.





చైతన్య యాత్ర కార్యక్రమం లో భాగంగా రెండొవ విడత మొదట రోజు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌కు సిపిఎస్, రద్దు, పెండింగ్ డిఏలు విడుదల, నూతన పి ఆర్ సి, అమలుకై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమాలలో రాష్ట్ర అధ్యక్షులు బాజీపఠాన్, అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి కరిమి రాజేశ్వర్ రావు, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు ధనరాజు, పెంచలయ్య, అశోక్, చలపతి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

- తిరుపతి, మే 20(నిఘా న్యూస్):

## సమస్యల పరిష్కారానికే పదవులని నిరూపించిన నేత

### చీమపాడులో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



**కారేపల్లి, మే 20 (నిఘా న్యూస్):** పదవులు ప్రజాసమస్యల పరిష్కారానికే అని నిరూపించిన మహానేత పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి కే.నరేంద్ర అన్నారు. చీమల పాడులో సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వల్లెబోయిన కొండలరావు అధ్యక్షతన జరిగిన సభలో నరేంద్ర మాట్లాడుతూ చట్టసభలలో ప్రజల కోసం ఎలా పని చేయాలో నిరూపించారన్నారు. నిరాడంబరత, సిద్ధాంత స్వచ్ఛతకు, మానవ విలువలకు నిలువెత్తు రూపంగా పుచ్చలపల్లి సుందరయ్య నిలిచారన్నారు. కులమత ప్రాంతీయతత్వం లేకుండా మార్క్సిస్టు సిద్ధాంతాన్ని భారతదేశంలో అన్వయించి మార్గనిర్దేశం చేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంకు అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా పోరాటాలు నిర్మించడమే నేటి కమ్యూనిస్టులు కర్తవ్యమన్నారు. ఈసందర్భంగా పార్టీ పతాకాన్ని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎర్రిపోతు భద్రయ్య ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో యనమనగండ్ల రవి బాబు, అజ్మీర శోభన్ బాబు, ధరావత్ వినోద్, శేరు వెంకటేశ్వర్లు, రాచబంటి పుల్లయ్య, మన్నెం బ్రహ్మయ్య, భూక్య శీను, షేక్ చిన్న సైదులు, మాలోత్ హనుమ, భారత లక్ష్మి, బానోత్ బావ్ సింగ్, ధరావత్ రవి, భూక్య కఅష్ణ, కొండం వెంకటేశ్వర్లు, మాలోతు రామకోటి, మోతి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మారేడు చిన్న 4వ వర్ధంతి వేడుకలు



**అబ్దుల్లాపూర్‌మెట్, మే 20(నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్టు మండల ప్రజానాట్యమండలి మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మారేడు చిన్న 4వ వర్ధంతి వేడుకలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, జిల్లా నాయకులు పబ్బతి లక్ష్మణ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేతరాజు నరసింహ, దాసరి ప్రసాద్, మారేడు చిన్న కుటుంబ సభ్యులు, ప్రజా నాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందాలి : సీపీఐ



**కారేపల్లి, మే 20 (నిఘా న్యూస్):** కారేపల్లి పారదర్శకంగా అర్హులైనవారందరికి ప్రభుత్వ పథకాలు అందాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు డిమాండ్ చేశారు. కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి, భాగ్యనగర్‌తండాలలో సీపీఐ గ్రామసభలు నిర్వహించారు. ఈ సభలలో పాల్గన్న యర్రా బాబు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అరోపణలపై ప్రభుత్వ స్పందించాలని గ్రామసభలోనే ఎంపిక పక్రియ చేపట్టాలన్నారు. రైతు భరోసాపై ఎన్నో ఆశాలతో రైతులు ఎదురు చూస్తున్నారన్నారు. రుణమాఫీ కాక, రైతు భరోసా రాక రైతులు తీవ్ర నిరుత్సహంతో ఉన్నారన్నారు. మహిళ సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏపూరి లతాదేవి మాట్లాడుతూ అందాల పోటీల మీద పెట్టిన శ్రద్ద, రాష్ట్రాభివఅద్ధిపై పెడితే సంతోషించేవారమన్నారు. మహిళల హక్కులకు భంగం కలుగుతున్న పాలకులు అందాల పోటీలకు ప్రోత్సహిస్తున్నారన్నారు. భాగ్యనగర్ తండా శాఖ కార్యదర్శిగా ఇస్లావత్ అమ్మ, సహాయ కార్యదర్శిగా రెడ్డిబోయిన రవిలను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకఅష్ణ, ఉంగరాల సుధాకర్, పుచ్చకాయల శ్రీనివాసరావు, గుగులోతు మాంగు, సయ్యద్ అమీర్, కోటమ్మ, లకావత్ కృష్ణ, ఇస్లావత్ బాలాజీ లకావత్ హరిదాస్, బోడ బద్రు, వాంకుడోత్ కొలియా, గుగులోత్ రావు, మాలోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన



### ఆయిల్ ఫామ్ పంట సేకరణ ప్రారంభించిన ముధోల్ ఎమ్మెల్యే

**ముధోల్, మే 20 (నిఘా న్యూస్):** రైతులు ఆయిల్ ఫామ్ పంటల సాగుతో అధిక లాభాలు పొందవచ్చునని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామా రావు పటేల్ అన్నారు. లోకేశ్వరం మండలం పంచగుడి గ్రామంలో మంగళవారం ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ, ఫ్రీ యూనిక్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సేకరణ నేపథ్యంలో రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ముఖ్యఅతిథిగా హాజరై అయిల్ పామ్ చెట్టు మొదటి గెలను కోసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 80-90 శాతం సబ్సిడీతో ప్రోత్సహించే, అధికలాభాలనిచ్చే ఆయిల్ పామ్ పంటల సాగుపై రైతులు ఆసక్తి చూపించాలన్నారు. పొద్దుతిరుగుడు నువ్వు, పత్తి, వేరుసెనగ, మినుము, పెసరు, తొగరి, మొక్కజొన్న, సోయా, జొన్న, లను అంతర్ పంటలుగా వేసుకోని ఎక్కువ లాభాలు గడించ వచ్చునని రైతులకు సూచించారు.

ఈ పంట సాగుకు వ్యవసాయదారులను ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్, పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు,భాజపా మండల కన్వీనర్ బొడికె సాయన్న, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు, నాయకులు రాజేష్ బాబు, చిన్నారావు, శ్రీధర్, గంజాల గంగాధర్, మంద భాస్కర్, కొందాపురం రాజశేఖర్, ఆనందరావు పటేల్,నగేష్ గౌడ్, ఫ్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ మల్లేశ్వరరావు, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారులు బి.వి.రమణ, జావిద్ పాషా, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను ఎత్తివేయాలి : సిఐటియు



**నాచారం, మే 20 (నిఘా న్యూస్):** నాలుగు లేబర్ కోడ్ లను ఎత్తివేయాలి జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా నాచారం పరిశ్రమ ప్రాంతంలోని వైట్ టర్బో పరిశ్రమ ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. నినాదాలు చేస్తూ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేయడం జరిగింది. ఈ లేబర్ కోడ్ల వలన కార్మికులకు అన్యాయం జరుగుతుందని గణేష్ అన్నారు. ఈ లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు భద్రత సౌకర్యాలు భవిష్యత్తులో ఉండవని అన్నారు. ఎనిమిది గంటల పని విధానం పోతుందని 12 గంటల పని విధానం అమల్లోకి వస్తుందని ఏమనులకు అనుకూలంగా బానిసల్లాగా పని చేసే రోజులు వస్తున్నాయని దీనివల్ల కార్మిక వర్గానికి ప్రయాణం కాకుండా కేవలం యజమానులకు అనుకూలంగా పెట్టుబడు దారులకు భారీ లాభాలు చేకూర్చే విధంగా నూతన లేబర్ కోట్లు ఉన్నాయని చెప్పడం జరిగింది. ఇప్పటివరకు ఉన్న కొద్దో గొప్పో కార్మిక చట్టాలు పూర్తిగా తొలగించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. సంఘం పెట్టుకొని హక్కు కోల్పోతున్నారు. ఎప్పుడైనా కంపెనీ బందు చేయాలనుకుంటే స్థానిక ప్రభుత్వాన్ని పర్మిషన్ తీసుకునే విధంగా పాత చట్టం ఉండేది ఇప్పుడు కొత్త చట్టం ప్రకారం ప్రభుత్వం దగ్గర పర్మిషన్ తీసుకోవాల్సిన అవసరం లేకుండా నూతన చట్టం తయారు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కార్మికులకు కనీస వేతనం 26 వేలు కావాలని అనేక విధాలుగా పోరాటాలు చేస్తుంటే కనీసం వేతనం అనేది లేకుండా యజమానులు ఎంత ఇస్తే అంత తీసుకునే విధంగా నూతన చట్టం తయారు చేయడం జరిగింది.

దీనివలన పర్మనెంట్ కొలువులనేది పూర్తిగా లేకుండా చేసే ప్రయత్నం జరిగింది. బోనస్ చట్టం ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యాలు ఇప్పటివరకు అనుభవిస్తున్న కార్మిక వర్గం భవిష్యత్తులో కార్మికులు యజమానులకు అనుగుణంగా వివరిస్తేనే ఉద్యోగం ఉండే పరిస్థితి ఉంది యజమానులు దయా దక్షిణాలపై ఆధారపడే బోనస్ తీసుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని తెలియజేయడం జరిగింది భవిష్యత్తులో జూలై 9వ తేదీ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సత్యం గౌడ్, శ్రీనివాస్, ఆలీ ,సుభాన్ ,నరసింగరావు, రాజు, వెంకటేష్ ,గోపాల్, సుధాకర్, బాలరాజ్ ,నరసింహ, నర్సింగరావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# అరగంట యోగాతో పదిలంగా ఆరోగ్యం

### ప్రతి రథసప్తమికి 108 సూర్య నమస్కారాలు




**తిరుపతి, మే20 (నిఘా న్యూస్):** ప్రతి మనిషి ప్రతిరోజు కనీసం అరగంట,30. నిమిషములు యోగ చేసుకుని ఆరోగ్యంగా జీవించాలని నా ఆశ అని యోగ గురువు టి వాస్ దేవ రెడ్డి రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్ వ్యాస యూనివర్సిటీ బెంగళూరులో వై ఐ సి ట్రైనింగ్ చేశానని ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు మరియు ఎల్ఐసి బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు ను 108 సూర్య నమస్కారములకు గాను అవార్డ్స్ ఇవ్వడం జరిగిందని ఈనాటికీ 777 రౌండ్ ఆఫ్ 108 సూర్య నమస్కారములు పూర్తి చేయడం జరిగిందని మొత్తం 85 వేల 20 సూర్య నమస్కారములు పూర్తి చేశానని ఇందుకుగాను 33 నెలలో ఎవరి పట్టిందని ఇదంతా యోగా పై ప్రజలకు అవగాహన కలగాలన్న సంకల్పంతో చెబుతున్నానని అన్నారు. విద్యార్థుల కోసం బైరాగి పట్టడ, పద్మావతి హైస్కూల్ లో యోగా సెంటర్లను నడుపుతున్నానని ప్రతిరోజు ఉదయం 5:30 నుండి 7 గంటల వరకు ప్రాక్టీస్ చేస్తున్నాను. అలాగే ప్రతి సంవత్సరం రథసప్తమికి 108 సూర్య నమస్కారములు కార్యక్రమం చేస్తున్నామన్నారు. యోగాతో ఆరోగ్యం అందరూ ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నాను మరిన్ని వివరముల కొరకు నా ఈ నెంబర్ 9440487654 కు ఫోన్ చేయగలరని తెలిపారు.

# కార్మికులను నట్టేట ముంచుతున్న బిజెపి



### మొవ్వలో నిరసన ప్రదర్శన చేసిన కార్మిక సంఘాలు

మొవ్వ, మే 20( నిఘా న్యూస్): కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించు కొన్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడానికి వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా పది కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం సి ఐ టి యు మండల కమిటీ ఆధ్వర్యంలో మొవ్వ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగినది. కార్మిక చట్టాలను కాపాడాలని, లేబర్ కోడ్ లను వెనక తీసుకోవాలని, స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలని, కాంటాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, మధ్యాహ్నం భోజనం కార్మికులకు రావలసిన పెండింగ్ బిల్లులు జీతాలు విడుదల చేయాలని, పంచాయతీ రంగంలో టెండర్ విధానం రద్దు చేయాలని కార్మికులను రెగ్యులర్ చేయాలని, బిల్లింగ్ సంక్షేమ బోర్డును పటిష్టంగా అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న క్లైమ్ లను విడుదల చేయాలని, ముఠా, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేయటం జరిగినది. ఈ సమస్యల పరిష్కారం కోసం జూలై 9న జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కాకి రాజశేఖర్, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొడాలి శ్రీనివాస్ రావు, బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ మండల వైస్ ప్రెసిడెంట్ ఏనుగు శ్రీనివాసరావు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు దేవమణి, మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం నాయకులు పెదముత్తేవిరాణి, ఎస్తేరు రాణి కాటా ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శీలం కాటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొడాలి కరుణాకర్, తప్పెట లాజర్, బిల్లింగ్ వర్కర్స్ కార్మికులు గోపి, సి హెచ్ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు. వీరికి మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు సంఘీభావం ప్రకటించారు.



## నేడు సైలని బాబా దర్గా ఉత్సవాలు

**వరంగల్, మే 20 (నిఘా న్యూస్):** హనుమకొండ జిల్లా దామెర మండలం ఓగులాపూర్ గ్రామంలోని సైలని బాబా దర్గాలో మే 21వ రోజున జరిగే గంధం జాతర ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యే సమీక్షించారు. దర్గా పీఠాధిపతి హజ్రత్ పీర్ హాజి ముహమ్మద్ అబ్దుల్ హమీద్ షా మియ, అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకొనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## నేడు కుప్పంలోని గంగమ్మ జాతరలో చంద్రబాబు పూజలు

**చిత్తూరు, మే 20(నిఘా న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక రోజు జిల్లా పర్యటనలో భాగంగా మే 21న బుధవారం కుప్పం రానున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి మే 21న బుధవారం మధ్యాహ్నం బెంగళూరు విమానాశ్రయం నుండి హెలికాప్టర్ ద్వారా బయల్దేరి మ.12.30 గంటలకు గుడిపల్లి మండలం ద్రవిడ యూనివర్సిటీ చేరుకుంటారని, తదుపరి మ.12.50 గం. లకు కుప్పంలోని ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానం చేరుకుని జాతర వేడుకలలో పాల్గొంటారన్నారు. అనంతరం మ.1.40 గం. లకు ద్రవిడ యూనివర్సిటీ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుని మ.2.30 గం.లకు హెలికాప్టర్ ద్వారా బెంగళూరు విమానాశ్రయం తిరుగు ప్రయాణం అవుతారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రమాదానికి గురైన మెకానిక్‌కు పదివేల సాయం

### టూ వీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవుల ముని రెడ్డి



**తిరుపతి, మే 20(నిఘా న్యూస్):** రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురైన మెకానిక్ భాస్కర్ నాయుడుకు పదివేల రూపాయలు ఆర్థిక సాయాన్ని మంగళవారం తిరుపతి జిల్లా టూ వీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవుల ముని రెడ్డి అందజేశారు. స్థానిక లక్ష్మీపురం సర్కిల్లో భాస్కర్ నాయుడు మెకానికల్ షాపును నడుపుకుంటూ ప్రమాదవశాత్తు కాలు విరిగి ఆపరేషన్ అయిన నేపథ్యంలో అసోసియేషన్ నేతలు మేమున్నాం అని ఆర్థికంగా భాస్కర్ నాయుడు కుటుంబాన్ని ఆదుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఆవుల ముని రెడ్డితో పాటు ఉపాధ్యక్షులు ప్రభు, సెక్రటరీ జలంధర్,జాయింట్ సెక్రెటరీ గురు, ఆచారి రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణరావు ట్రెజరర్ బాబు,కమిటీ ఇన్చార్జ్ కేశవ తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

### అదనపు జిల్లా కలెక్టర్ జే ఎల్ బి హరిప్రియ



**శామీర్‌పేట, మే 20 (నిఘా న్యూస్):** జె ఎల్ బి హరిప్రియ అదనపు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం డిఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, డిసిఓ వెంకట్ రెడ్డి, డిఎఓ చంద్రకళ ఎదులాబాద్, మాదారం మేడ్చల్ కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రం రికార్డులను మంగళవారం పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా కొనుగోలు కేంద్రాలలో తగినంత హమాలీలను ఏర్పాటు చేసి, దాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని వద్దు దింపుకు సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని దాన్యం కొనుగోలు ఇన్చార్జిలకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడి వారికీ ధాన్యం తీసుకువచ్చే ప్రక్రియలో భాగంగా తేమ తులు మట్టి పెద్దలు లేని నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావడానికి రైతులను కోరడమైనది. ఈ విషయంలో రైతులను అగ్రుతపరచావలసిందిగా సంబంధిత ఎ ఈ ఓ లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలో కురుస్తున్న ఆకాల వర్షాల సమాచారాన్ని ఫోర్కాస్ట్ యాప్ ద్వారా సమాచారాన్ని ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్సార్డ్‌ల ద్వారా రైతులకి సమాచారం ముందస్తుగానే తెలియపరచడం ద్వారా రైతులను అలర్ట్ చేయడం జరుగుతుంది. తద్వారా రైతులు తగుజాగ్రత్తలు ముందస్తుగ తీసుకోని తమ ధాన్యాన్ని తడవకుండా కాపాడుకావలెను. రైతు తమ ధాన్యం అమ్మిన 48 గంటలలో నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుంది.



ఖైరతాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు డాక్టర్ రోహిన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన అంబర్ పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చేగూరి రఘు బాబు గంగపుత్ర.

– అంబర్‌పేట, మే 20(నిఘా న్యూస్):

# అంధకారంలో బర్కత్ పుర హౌసింగ్ బోర్డ్ కాలనీ పార్క్

### చీకట్లోనే వాకింగ్ చేస్తూ ఇబ్బంది పడుతున్న ప్రజలు

**అంబర్‌పేట, మే 20(నిఘా న్యూస్):** కాచిగూడ డివిజన్ లోని బర్కత్ పుర హౌసింగ్ బోర్డ్( అంజయ్య) కాలనీ పార్క్ లో రాత్రుళ్లు అంధకారం రాజ్యమేలుతుంది. ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ పార్క్ తెరిచి ఉంటుంది. స్థానిక కాలనీవాసులే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి ఈ పార్కులో వాకింగ్ చేయడానికి పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తుంటారు. అదేవిధంగా ఈ పార్కులో షటిల్ కోర్ట్, ఆట పరికరాలు ఉండడంతో క్రీడాకారులు పిల్లలు ఇక్కడికి వస్తుంటారు. అయితే ఈ పార్కులో ఒకవైపు లైట్లు పనిచేయడం లేదు. దీంతో చీకట్లోనే వాకర్లు వాకింగ్ చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. అదేవిధంగా పార్కులో సేద తీరడానికి వచ్చే ప్రజలు సైతం చీకట్లోనే కూర్చోవాల్సిన పరిస్థితి నెలకొంది. అంధకారం కారణంగా సాయంత్రం వేళల్లో పార్కు వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాడైపోయిన లైట్లకు మరమ్మతులు చేయించాలని స్థానిక కాలనీవాసులు జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ విభాగం అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. లక్షలాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పరిచిన ఈ ఆధునాతన పార్కులో అంధకారం రాజ్యమేలుతున్న ప్రజాప్రతినిధులు గాని, అధికారులు గాని పట్టించుకోక పోవడం శోచనీయమని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# తిరుపతిలో జనసేన మరింత బలపడాలి

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు





**తిరుపతి మే 20(నిఘా న్యూస్):** జనసేన క్రియా శీలక సభ్యత్వ కిట్ లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణి చేశారు. మంగళ వారం రాత్రి ఓ ప్రైవేట్ హొటల్‌లో జరిగిన జనసేన సభ్యత్వ కిట్స్ పంపిణీలో మొదటి పది స్థానాల్లో నిలిచిన వారిని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సన్మానించి కిట్స్ అందించారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన ప్రెసిడెంట్ టీమ్ సభ్యుల సమక్షంలో కిట్స్ పంపిణీ జరిగింది. 1048 మంది సభ్యత్వాలు చేర్పించి ఆరణి మదన్ మొదటి స్థానంలో నిలువగా 1011 మందితో దినేష్ జైన్, 770 మందిని చేర్పించి మాజీ తహసీల్దార్ నరసింహులు నాయుడు మూడో స్థానంలో నిలిచారు. కాగా రాయలసీమలో అత్యధిక మెజారిటీ తిరుపతి వాసులు తనను గెలిపిస్తే జనసేన క్రియాశీలక వాలంటీర్లు సభ్యత్వ నమోదులో తిరుపతిని మొదటి స్థానంలో నిలిపారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. 2023లో నాలుగు వేల క్రియాశీలక సభ్యత్వం ఉంటే 2024లో పదహారు వేల 146 మందికి చేరిందని ఆయన చెప్పారు. వచ్చే ఏడాది కూడా జనసేన సభ్యత్వ నమోదు లో తిరుపతిని మొదటి స్థానంలో నిలిపేందుకు క్రియా శీలక వాలంటీర్లు పని చేయాలని ఆయన కోరారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే ఐదు లక్షల రూపాయలు, గాయపడితే 50 వేల రూపాయలు బాధిత కుటుంబానికి అందుతుందని ఆయన తెలిపారు. పవన్ కళ్యాణ్ ముందు చూపుతో కార్యకర్తల సంక్షేమం కోసం భీమా సౌకర్యం సభ్యత్వ నమోదు తో ముడిపెట్టారని ఆయన చెప్పారు. సభ్యత్వ నమోదుకు ఒక కార్యకర్త ఐదు వందల రూపాయల కడితే మిగిలిన పదిహేనువందల రూపాయలు పవన్ కళ్యాణ్ కడుతిన్నారని ఆయన తెలిపారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నాటికి ప్రతి డివిజన్ లోనూ జనసేన బలపడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూరం లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో అమరులైన భారత సైనికులకు రెండు నిమషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, కీర్తన, ఆకుల వనజ తదితరులు పాల్గొన్నారు.

# తనపల్లి టిడిపి కార్యాలయం వద్ద మినీ మహానాడు

### హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



**చంద్రగిరి, మే 20 (నిఘా న్యూస్):** తిరుపతి రూరల్ మండలం తనపల్లి వద్ద గల రఘునాథ్ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా ప్రారంభమైన మినీ మహానాడు కార్యక్రమం. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షతన మినీ మహానాడు నిర్వహించారు. మినీ మహానాడుకు విచ్చేసిన నియోజకవర్గంలోని నాయకులను, కార్యకర్తలను, ప్రజలను పేరు పేరునా ఆప్యాయంగా పలకరించినారు. పార్టీ కార్యాలయ ఆవరణలో టిడిపి పార్టీ జెండాను ఆవిష్కరించి,పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు.ప్రతి ఐదేళ్ల కి ఒక్కసారి నిర్వహిస్తున్న మహానాడులో భాగంగా నియోజకవర్గంలో మినీ మహానాడు నిర్వహించడం ఆనవాయతిక వస్తుందని తెలిపారు.ఈ నెల 27,28,29తేదీలలో కడపలో నిర్వహించే మహానాడు సభను విజయవంతం చేయవలసిందిగా చంద్రగిరి నియోజకవర్గ కూటమి ప్రభుత్వం నాయకులు,కార్యకర్తలను కోరినారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.కూటమి ప్రభుత్వం వచ్చిన పది నెలల కాలంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి వివరించారు. చంద్రగిరి నియోజకవర్గంలోని యువతీ యువకులకు, మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.నా గెలుపును ఓర్వలేని వాళ్లు నాపై దుష్ప్రచారాలు చేస్తూ,మన కార్యకర్తలను నాయకులను మభ్యపెడుతున్నారని అన్నారు. 30సంవత్సరాల తర్వాత అత్యధిక మెజారిటీతో టిడిపిని గెలిపించినందుకు మీ అందరికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్

**కుత్బుల్లాపూర్, మే 20 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ లోని శ్రీ కృష్ణ ప్రణామి సేవా సమితీ ఆధ్వర్యంలో డాక్టర్ సదానంద్ జీ మహారాజ్ పర్యవేక్షణలో నూతనంగా నిర్మించనున్న శ్రీకృష్ణ భగవాన్ దేవాలయానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడు అది నిన్ను కాపాడుతుందని ప్రపంచానికి చాటిన దైవం శ్రీకృష్ణుడని, భగవద్గీత అనేది ఒక ఇతిహాసం మాత్రమే కాదని, మానవుని జీవన విధానానికి మార్గదర్శిక, భగవద్గీత పఠనం ద్వారా మనలోని చెడును తొలగించుకొని సన్మార్గం వైపు జీవన విధానం మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్దిరాములు, నరేందర్ రెడ్డి, కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, మాధవ రెడ్డి, సుమేర్ సింగ్, దేవాలయ కమిటీ చైర్మన్ నరేష్ మిట్టల్, ఉపాధ్యక్షులు రాంనారాయణ జీ మిట్టల్, ప్రధాన కార్యదర్శి గణేష్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి ప్రదీప్ అగర్వాల్, కోశాధికారి చేతన్ శర్మ, ముఖ్య సలహాదారులు జోగి రామ్ జి అగర్వాల్, రాజీవ్ అగర్వాల్, సవర్మాల్ అగర్వాల్, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల నిఘాతో నేరాల నివారణ

### డిఎస్పి నల్లపు లింగయ్య



**నారాయణపేట, మే 20 (నిఘా న్యూస్):** జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో, కమాండ్ కంట్రోల్ లోని సీసీ కెమెరాలను డిఎస్పి నల్లపు లింగయ్య పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ పోలీసులు నిరంతరం సీసీ కెమెరాలను పరిశీలిస్తూ జిల్లా కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన, రోడ్డు ప్రమాదాలు, అల్లర్లు జరిగిన వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రతిరోజు ఐటి కోర్ టీమ్ మానిటరింగ్‌తో సిసి కెమెరాలను టెక్నీషియన్లతో ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఉండడంవల్ల దొంగతనాలు చేయడానికి భయపడతారని అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించడానికి అవకాశం ఉంటుందని, నేరాల నివారించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి త్వరితగతిన ఘటన స్థలానికి చేరుకొని బాధితులకు సహాయం అందించడం జరుగుతుందని, పోలీస్ స్టేషన్లో ఉద్యోగుల పనితీరు ఎలా ఉంది, సమయాన్ని ఎలా ఉపయోగిస్తున్నారు అనే విషయాలను పర్యవేక్షించవచ్చని తెలిపారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా గ్రామాలలో కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ కోరారు. డీఎస్పీ తో పాటు ఎస్ బి, ఎస్ఐ నరేష్, ఐటి కోర్ పిసి శ్రీనివాసులు, కమాండ్ కంట్రోల్ టీం పాల్గొన్నారు.



# టీడబ్ల్యూజెఎఫ్ రాజేంద్రనగర్ నూతన కార్యవర్గం

### అధ్యక్ష కార్యదర్శులుగా ఎ. గోపాల్,ఇ.బుచ్చన్న

**శంషాబాద్, మే 20(నిఘా న్యూస్):** జర్నలిస్టులందరూ ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూజెఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.సత్యనారాయణ ఎం.సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం శంషాబాద్ లోని పద్మావతి గార్డెన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ విస్తృత స్థాయి సమావేశం నేషనల్ కమిటీ సభ్యులు బి. దేవేందర్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు జిల్లా యూనియన్ నాయకులు గణేష్, సురేష్ కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు. ముందుగా ఈనెల 12వ తేదీన మరణించిన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు విక్రమ్ రావుకు నివాళులు అర్పించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, సైదులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడ జర్నలిస్టుల పరిస్థితి ఏమి మారలేదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టుల పరిస్థితి దినదిన గండంగా మారిందన్నారు. హక్కులు సాదించుకోవడం కోసం యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని సూచించారు. సీనియర్ నాయకులు గణేష్ , సురేష్, చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మరింత బలోపేతంగా ఎదగడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీ నిబద్ధత అంకితభావంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పని చేయాలన్నారు. యూనియన్ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సమస్యల సాధన కోసం కార్యచరణతో ముందుకు వెళ్లాలన్నారు. అక్రిడిడేషన్ కార్డులు,హెల్త్ కార్డులు,విద్యలో రాయితీ,ఇళ్ల స్థలాలు సాధించడం కోసం పోరాటాలు నిర్వహించాలన్నారు.జిల్లా నూతన కమిటీ సభ్యులుగా బి.దేవేందర్,కే. సుదర్శన్ గౌడ్,ఎం. శ్రీనివాస్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ యూనియన్ నాయకులు నర్సింహా రెడ్డి, పి. విక్రమ్ కుమార్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

### ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ

రాజేంద్రనగర్ నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఏ.గోపాల్, ఇ.బుచ్చన్న, ఉపాధ్యక్షులుగా ఇ.ప్రభాకర్, పి.నర్సింహ యాదవ్, పి.మాధవచారి, కోశాధికారిగా ఎ.భానుమూర్తి, సహాయ కార్యదర్శులుగా కె.సతీష్ బాబు, పి.యాదగిరి, మద్దూర్ శ్రీనివాస్, సలహాదారు కోళ్ల యాదయ్య, ప్రచార కార్యదర్శిగా ఆర్.జ్ఞానేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కాంగ్రెస్ కమిటీల పూర్తికి దరఖాస్తుల స్వీకారం



**ఇల్లందు, మే 20 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణంలోని ఐతా ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణానికి సంబంధించిన కీలక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య, అధ్యక్షత నిర్వహించగా ముఖ్య అతిథిగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య,అలాగే టిపిసిసి ఆధ్వర్యంలో నియమితులైన జిల్లా అబ్జర్వర్లు టిపిసిసి ఉపాధ్యక్షులు డా. శ్రవణ్ కుమార్ రెడ్డి,టిపిసిసి జనరల్ సెక్రటరీ ప్రమోద్ కుమార్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఇల్లందు మండలం, టౌన్, టేకులపల్లి మండలాల స్థాయి కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ ప్రక్రియలో భాగంగా, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, బీ–బ్లాక్ అధ్యక్ష పదవులకు ఆసక్తి ఉన్న ఆశావహుల నుండి అధికారికంగా దరఖాస్తులు స్వీకరించారు.అభ్యర్థులందరూ తమ దరఖాస్తులను పార్టీ గైడ్‌లైన్స్ ప్రకారం సక్రమంగా సమర్పించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తల అభిప్రాయాలను గౌరవిస్తూ ఈ దరఖాస్తులను అబ్జర్వర్లకు అందజేశారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత ప్రజల హృదయ స్పందన ఆపరేషన్ సింధూర్



### మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్

**మేడ్చల్, మే 20 (నిఘా న్యూస్):** భారత త్రివిధ దళాల ఆపరేషన్ సింధూర్ విజయానికి మద్దతుగా మనం సైతం దేశం కోసం తిరంగా ర్యాలీ బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షురాలు శైలజ నేతృత్వంలో మేడ్చల్ పుర వీధుల గుండా వందలాది మంది ప్రజలు బిజెపి శ్రేణులతో కలిసి నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ పెంచి పోషించిన ఉగ్రబూతం భారత మహిళా మణుల సింధూరాన్ని హరిస్తే భారత త్రివిధ దళాల నేతృత్వంలో పాక్ సైన్యం,ఐఎస్ఐ ప్రేరణతోనే పహల్గాంలో ఉగ్రవాదులు హేయ నరమేధానికి ప్రతిస్పందనగా 'ఆపరేషన్ సిందూర్'తో గర్జించిన భారత్– సామాన్య పౌరులకు ప్రమాదం వాటిల్లకుండా తన సార్వభౌమత్వానికి సవాలు విసురుతున్న ముష్కర మూకలపై విరుచుకుపడడం గర్వకారణం అని పేర్కొన్న ఈటల రాజేందర్. అదే సమయంలో మహిళా సైనికాధికారిణులు కల్నల్ సోఫియా ఖురేషి, వ్యోమికా సింగ్ ల ద్వారా మహిళా పౌరుషాన్ని చాటిన అపూర్వ విజయం అని ఆయన కొనియాడారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పట్లోల్ల విక్రమ్ రెడ్డి,రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి,నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి,తిరంగా ర్యాలీ కన్వీనర్ సామల పవన్ రెడ్డి,కో కన్వీనర్ సంపత్ యాదవ్,మాజీ కౌన్సిలర్లు హంస కృష్ణ గౌడ్,దొడ్ల మల్లికార్జున్, అమరం సరస్వతి,నాయకులు లక్ష్మా రెడ్డి,మోహన్ రెడ్డి,గౌరారం జగన్ గౌడ్, కొండం ఆంజనేయులు,నరేందర్ రెడ్డి,రామన్న గారి శ్రీనివాస్ గౌడ్,లవంగ శ్రీకాంత్, జకట ప్రేమ్ దాస్,హేమలత రెడ్డి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# గండిగూడ ఫామ్ హౌజ్‌పై పోలీసుల దాడి

### సౌండ్ సిస్టమ్, హుక్కా పరికరాలు స్వాధీనం
### కేసు నమోదు చేసిన పోలీసులు



**శంషాబాద్, మే 20(నిఘా న్యూస్):** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి గండిగూడ గ్రామంలోని ఎంఆర్జీ ఫామ్ హౌజ్ లో హైదరాబాద్ ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు హుక్కా తాగుతూ, పేద్ద మొత్తంలో డీజే శబ్దాలతో స్థానిక ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దింతో ఫామ్ హౌజ్ చేరుకున్న పోలీసులు.12 మంది వ్యక్తులు ఆయా శాఖలకు సంబందించిన అధికారుల నుండి ఎటువంటి అనుమతి తీసుకోకుండా ఫార్మ్ హౌస్ నందు పార్టీ చేసుకుంటున్నారు.శంషాబాద్ పోలీసులు వారిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి స్పీకర్ బాక్స్ లను,హుక్కా తాగడానికి ఉపయోగించే పరికరాలను స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ కె.నరేందర్ రెడ్డి తెలిపారు.

# వోల్గా ఆర్చరీ అకాడమీకి ఆర్చరీ ఉపకరణాలు

### అందచేసిన అమరావతి బోటింగ్ క్లబ్ ప్రతినిధులు

**విజయవాడ,మే20(నిఘా న్యూస్):** వోల్గా ఆర్చరీ అకాడమీకి రూ. 1.16 లక్షల విలువైన ఆర్చరీ ఉపకరణాలను అమరావతి బోటింగ్ క్లబ్ ప్రతినిధులు కలెక్టర్ లక్ష్మీశ చేతులమీదుగా అందించారు. విలువిద్యలో క్రీడాకారులకు మరింత నైపుణ్యాలను అందించి.. వచ్చే ఒలింపిక్ క్రీడల్లో వోల్గా ఆర్చరీ అకాడమీలో శిక్షణ పొందిన క్రీడాకారులు పతకాన్ని సాధించడమే లక్ష్యంగా శిక్షణ అందించి.. నగరానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, పీ 4 విధానం స్ఫూర్తితో క్రీడా పరికరాలను అందించేందుకు ముందుకొచ్చిన అమరావతి బోటింగ్ క్లబ్ ప్రతినిధులను అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో వీరు క్రీడా పరికరాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనదగ్గర ప్రతిభ ఉన్న విలువిద్య క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని.. వారికి మరింత నాణ్యమైన శిక్షణ అందిస్తే ఒలింపిక్‌తో పాటు- వివిధ అంతర్జాతీయస్థాయి పోటీ-ల్లోనూ రాణించే సత్తా ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పీ4 విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని వోల్గా ఆర్చరీ అకాడమీకి అమరావతి బోటింగ్ క్లబ్ మార్గదర్శిగా సహాయం అందించినట్లు- తెలిపారు. ఆర్చరీ అకాడమీ ఎలాంటి లాభాపేక్ష లేకుండా శిక్షణ అందిస్తూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తోందని.. ఈ నేపథ్యంలో బంగారు కుటుంబమైన అకాడమీకి సహాయమందించేందుకు బోటింగ్ క్లబ్ ముందుకొచ్చినట్లు- కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ) సీఈవో తరుణ్ కాకాని, వోల్గా ఆర్చరీ అకాడమీ చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ, ఆర్చరీ నేషనల్ కమిటీ- సభ్యులు బీవీ రమణ, జిల్లా టెజరర్ జి.ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాక్ ఆర్మీ చీఫ్‌కు ప్రమోషన్

### ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి

**ఇస్లామాబాద్,మే20(నిఘా న్యూస్):** భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ దాయాది దేశం పాకకలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అక్కడి సైన్యాధ్యక్షుడు జనరల్ ఆసిం మునీర్‌కు ప్రభుత్వం ప్రమోషన్ ఇచ్చింది. దేశంలో అత్యున్నత సైనిక హోదా కలిగిన 'ఫీల్డ్ మార్షల్'గా నియమించేందుకు అక్కడి కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిసింది. ఇటీ-వల భారత్-పాకిస్థాన్‌ల మధ్య చోటు-చేసుకున్న ఘర్షణలో ఆసిం మునీర్ కీలక పాత్ర వహించినట్లు- దాయాది దేశం భావి స్తోందట. ఇందులో తామే పైచేయి సాధించినట్లు- చెబుతున్నట్లు- సమాచారం. ఇలా వారి సాయుధ బలగాలను ముందుండి నడిపించినందుకే ఆర్మీ చీఫ్‌కు తాజా ప్రమోషన్ కట్టబెట్టినట్లు- స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాక్‌లోని ఉగ్ర, సైనిక స్థావరాలను తీవ్రంగా ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి అనేక ఆధారాలను కూడా భారత సైన్యం విడుదల చేసింది. ఈ క్రమంలో పదుల సంఖ్యలో పాకిస్థాన్ సైనికులు, అధికారులు మృతి చెందారని, అనేకమంది పాక్ సైనికులు గాయపడినట్లు- భారత సైనిక వర్గాలు వెల్లడించాయి. అయినప్పటికీ తమదే పైచేయి అని భ్రమలో ఉన్న పాకిస్థాన్.. తమ సైన్యాధ్యక్షుడికి పదోన్నతి కల్పించడం గమనార్హం.

# విద్యుత్ కార్యాలయంలో పూలే దంపతుల విగ్రహావిష్కరణ





### విగ్రహ దాతలు, గంగరాజు, చంద్రయ్య లక్ష్మీ నరసింహ

**ఆలేరు, మే 20(నిఘా న్యూస్):** ఆలేరు మండలం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగాల సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి విగ్రహాలను ఆవిష్కరించిన. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగాల బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే కుమారస్వామి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు విగ్రహాలు ఏర్పాటు చేయాలని మంగళవారం విద్యుత్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆయన చెప్పిన సమాజానికి సందేశం ఏందంటే మనిషి మారాలి అన్న దేశం మారాలి అన్న దేశ అభివృద్ధి ఎందుకంటే మన ధర్మశాస్త్రం గాని రుగ్వేదం గాని చూసినట్లయితే ఆనాడు చాతుర్ వర్ణ వ్యవస్థ బ్రాహ్మణులు క్షత్రియులు వైశ్యులు నుంచి దాదాపు ఇప్పుడు మన దేశంలో 6 వేల కులాలు ఉన్నాయి. ఇతర ఫార్వర్డ్ కమ్యూనిటీస్ దాదాపు 2003 మొత్తము సుమారు 600 కులాలు ఈ దేశంలో ఉన్నాయి. పూర్వంలో మనకు మహాత్మ జ్యోతిరావు పూలే చేసినటువంటి సేవలు నిరుపేద కులాలకు సంబంధించిన ఎంతోమంది పేద పిల్లలను విద్యార్థులను తన ఆస్తులను కూడా పెట్టి విద్యాలయాలను కట్టించి చదువు చెప్పారని ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామంటే మాత్మ జ్యోతిరావు పూలే సావిత్రి బాయ్ పులి అన్నారు. అగ్రకులాలు బ్రాహ్మణులు ఉన్న మన దేశంలో మనకు చదువులకు ఇబ్బందులుగా ఉండేది వారు మనల్ని ఒక వేరే ఒక రకంగా మనల్ని ఏర్పాటుదనంగా చూసేవారని జ్యోతిరావు పూలే పేదల పట్ల మమేకంగా ప్రేమ ఆప్యాయత ఉండి పేద విద్యార్థులను తీర్చిదిద్దారని ఎంతోమందికి ఉన్నత చదువులకు ఉన్నత స్థాయికి తీసుకు వచ్చారని అన్నారు.

ఆనాడు ఉన్నటువంటి కట్టుబట్ట కూడా అసాంఘిక కార్యక్రమాలు చదువుకోవద్దు దేశంలో మహిళలంతా అంటే అగ్రకులాలుగా లేకపోతే సుద్దులుగా ఆనాడు పుట్టినటువంటి మార్పులు ఈ దేశంలో మనిషి జీవితం మారాలంటే విద్యనే కీలకమని చెప్పిన జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూరాకుల అంజయ్య లైన్ ఇన్స్పెక్టర్ మోత్కూరు సంకూరి సిద్ధి లింగం డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదాద్రి జిల్లా, బొద్దుల మురళి జిల్లా అధ్యక్షులు, ధరణికోట నరేష్, డివిజన్ ప్రెసిడెంట్, ప్రేమ్ కుమార్, ఏ.డి యాదగిరి యాదాద్రి జిల్లా, ఈ ముత్యం గౌడ్ రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి బీసీ సంఘం, డాక్టర్ చందు కంపెనీ కార్యదర్శి వి మచందర్, ఏ.డి బీబీనగర్ మిట్ట వెంకటేశం గౌడ్ ఆలేరు ఏ,ఈ సంఘం వెంకటేశ్వర్లు ఆపరేషన్ భువనగిరి, బ్రహ్మేంద్ర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, చంద్రుడు కంపెనీ కార్యదర్శి, ఆలేరు సెక్షన్ లీడర్, ఆలేరు సబ్ డివిజన్ లీడర్ బీజని శ్రీకాంత్,ఆలేరు సబ్ డివిజన్ లీడర్ భాస్కర్, కార్యాలయం సభ్యులు ఆలేరు విద్యుత్ ఉద్యోగ సంక్షేమ సంఘం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు టి.రామ్మోహన్ రెడ్డి



**తాండూరు, మే 20 (నిఘా న్యూస్):** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పార్టీకి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు టి. రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు పట్టణ కేంద్రంలోని తులసి గార్డెన్ లో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహాకా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు టి. రామ్మోహన్ రెడ్డి, ఇంచార్జ్ వినోద్ కుమార్, నరేందర్ రామ్ శెట్టి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ ఎం రమేష్ మహారాజ్ హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వెల్లడించారు. ఎం. రమేష్ మహారాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు సముచిత స్థానం కల్పించాలని సభాముఖంగా వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందరికీ అందుతాయని ప్రజలకు భరోసా కల్పించారు. తాండూరు నియోజకవర్గంలో రహదారి నిర్మాణాల పనులు వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను, ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి, ఇంటింటికి సందర్శించి విస్తృతంగా ప్రచారం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. సమావేశం కంటే ముందు ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్లకు ఆత్మశాంతి కలగాలని రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హబిబ్ లాల, రాష్ట్రస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లాస్థాయి నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో అధికారుల అప్రమత్తం

### కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాట్లు: కలెక్టర్

**విజయవాడ, మే20 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్న వాతావరణ శాఖ, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, మునిసిపల్, వ్యవసాయ తదితర శాఖల అధికారులను అప్రమత్తం చేసినట్లు- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా 9154 970 454 నంబరుతో కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేశామని.. ప్రజలు తమకు ఎలాంటి ఇబ్బంది కలిగినా ఈ నంబరులో సంప్రదించి, సమాచారమివ్వాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా, సరఫరాలో ఆటంకం లేకుండా పంచాయతీరాజ్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటు-లో ఉండి, నిరంతరం పరిస్థితిని సమీక్షించాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా.. రోడ్లపై నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపేందుకు అవసరమైన సిబ్బంది, ఇంజిన్లను సిద్ధం చేసినట్లు- తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా చెట్లు- కూలితే వెంటనే తొలగించేలా ఆదేశాలిచ్చామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని.. చెట్ల కింద నిలుచోవడం వంటివి చేయొద్దని, వాహనాలను భద్రమైన ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలని, వర్షాలు పడే సమయంలో అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సహాయక చర్యలు అవసరమైనా చేపట్టేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉన్నట్లు- వివరించారు. వ్యవసాయ, అనుబంధ రంగాల జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంటల రక్షణకు సంబంధించి తగు సూచనలు చేయాలన్నారు. ఒకవేళ విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే వెంటనే పునరుద్ధరించి, సరఫరాకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

# ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల చర్చలు

### ఉద్యమ కార్యాచరన వాయిదా

**అమరావతి, మే20 (నిఘా న్యూస్):** ఉపాధ్యాయ సంఘాలతో ఏపీ ప్రభుత్వ చర్చలు ఫలించాయి. దీంతో ఉద్యమ కార్యాచరణను ఉద్యోగ సంఘాలు తాత్కాలికంగా వాయిదా వేసుకున్నాయి. సమాంతర మాధ్యమం విషయంలో మాత్రం మంత్రి నారా లోకేష్‌తో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోనున్నారు. మంగళవారం ఉపాధ్యాయ సంఘాలతో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ సచివాలయంలో చర్చించారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక తరఫున చర్చలు ఫలించినట్లు వారు ప్రకటించారు. ఎస్‌జీటీలకు మాన్యువల్ పద్ధతిలో బదిలీలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఒప్పుకుందని చెప్పారు. ఉన్నత పాఠశాలల్లో 49 దాటిన తరువాత 2వసెక్షన్ ఏర్పాటు చేసేందుకు సర్కార్ అంగీకరించింది.

ఫౌండేషన్ పాఠశాలల్లో 20రోల్ దాటిన తరువాత 2వ పోస్టు ఇస్తామని.. ఉన్నత పాఠశాలల్లో నిర్వహించే ప్రాథమిక పాఠశాలలు విడిగా నిర్వహిస్తామని కూడా ప్రభుత్వం అంగీకారం తెలిపింది. అలాగే వర్క్ లోడ్ ఎక్కువయ్యే సందర్భంలో వర్క్ లోడ్ ఉన్న సబ్జెక్టులకు అవసరం మేరకు అకడమిక్ ఇన్ స్ట్రక్టర్, సర్‌ప్లస్ ఉపాధ్యాయులను సర్దుబాటు- చేయడానికి కూడా ప్రభుత్వం అంగీకరించింది.

# అమరుడు చందు కుటుంబానికి ఆర్థిక సహాయం

**కన్నాయిగూడెం, మే 20 (నిఘా న్యూస్):** కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామానికి చెందిన సాధన పల్లి రవి అలియాస్ చందు ఇటీవల కర్రెగుటల్లో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట ఎన్కౌంటర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలకోటి మహేందర్ న్యాయవాది రవి స్వగ్రామమైన ఏటూరుకు వచ్చి కామ్రేడ్ రవి కుటుంబాన్ని పరామర్శించి, నివాళి అర్పించి, మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం అందించడం జరిగిగింది. సందర్భంగా కలకోటి మహేందర్ మాట్లాడుతూ ఇటీవల శత్రు దేశమైన



పాకిస్తానుతో యుద్ధం చేసిన కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి యుద్ధ విరమణ వేసిందని కానీ మావోయిస్టులు తాము చర్చలకు సిద్ధమని ప్రకటించి నప్పటికీ ఎన్కౌంటర్ చేయడం అత్యంత హేయమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యావంతులు యువత మావోయిజం వైపు కాకుండా ప్రజాస్వామ్య బద్ధమైన అంబేద్కరిజం వైపు పయనించి సామాజిక ఆర్థిక రాజకీయ పరమైన సమస్యలపై ప్రజాస్వామ్య యుతంగా ప్రజల్లో ఉండి పోరాటం చేయాలని కలకోటి మహేందర్ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి రాష్ట్ర అధ్యక్షులు పిలుపునిచ్చారు. కామ్రేడ్ రవి తల్లి సాధనపల్లి అన్నపూర్ణ కు అంబేద్కర్ చిత్రపటాన్ని అందించారు. కార్యక్రమంలో రవి తల్లి సాధన పల్లి అన్నపూర్ణ , అన్న సాధన పల్లి రాజు, మేనత్తలు భాగ్య, రాజేశ్వరి , ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, వట్టం జనార్ధన్ తుడుం దెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు, రచయిత వెంకట్ పెరమళ్ళ, మండల బిఆర్ఎస్ నాయకులు సుబ్బుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# హీరాబాద్ లో సీఎం పర్యటన చారిత్రాత్మకం కావాలి

- అభివృద్ధి కార్యక్రమలతో జిల్లా రూపురేఖలు మారాలి
- ప్రభుత్వ శాఖల సమన్వయంతో సీఎం పర్యటన విజయవంతం చేయాలి
- మంత్రి దామోదర రాజనర్సింహ





**సంగారెడ్డి, మే 20(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్టన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందు టకు నిరంతరం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈనెల 23వ తారీఖున జహీరాబాద్ లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,లు ఆదికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఈ నెల 23వ తారీకున సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన తెలంగాణ రాష్ట్రంలో చారిత్రాత్మకం కావాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనతో సంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో రూపురేఖలు మారుతాయన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో సీఎం పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సీఎం పర్యటన కోసం రూట్ మ్యాప్ ప్రణాళిక, సెక్యూరిటీ, బందోబస్తు, బారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీరు, హెలిప్యాడ్, హెల్త్ క్యాంప్‌లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో జాహిరాబాద్ లో బసవేశ్వర విగ్రహావిష్కరణ, కేంద్రీయ విద్యాలయ నూతన భవనం ప్రారంభోత్సవం, మహిళా పెట్రోల్ బంకు, జిల్లా అభివృద్ధి కోసం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని సూచించారు.ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టినపలు సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన స్టాల్‌లను పరిశీలించి సభలో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరంజహీరాబాద్ ఎంపీ సురేష్ శేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లాకు రావడం చాలా సంతోషమని జిల్లా ను ప్రగతి పథంలో నుండిపించుటకు మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేయనున్నారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జహీరాబాద్ నియోజకవర్గానికి ఎన్నో పరిశ్రమలను తీసుకువచ్చి, ప్రజలందరికీ ఉపాధి కల్పించిందని తెలిపారు. అనంతరం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలని పక్కా ప్రణాళికతో సీఎం పర్యటన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఓరుగల్లులో కాకతీయ సామ్రాజ్య వారసుడి పర్యటన

**వరంగల్, మే 20 (నిఘా న్యూస్):** కాకతీయ సామ్రాజ్య వారసుడు, 22వ రాజు కమల్ చంద్ర బంజ్ దేవ్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ భద్రకాళి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పోచమ్మ మైదానంలోని రాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాల వేశారు. తరువాత ఖిలా వరంగల్‌లోని శంభుని దేవాలయంలో కూడా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీలు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెద్దఅంబర్ పేట్‌లో... ఎలివేటర్ బ్రిడ్జిల నిర్మాణానికి కేంద్రం మంత్రి హామీ



**అబ్దుల్లాపూర్‌మెట్, మే 20 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్, లక్ష్మారెడ్డిపాలెం ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం పాద చారుల ఎలివేటర్ బ్రిడ్జిల నిర్మాణానికి కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అధికారికంగా లేఖ రాశారు. ఎంపీ చామల కిరణ్ విజ్ఞప్తి మేరకు సమస్య తీవ్రత, ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకొని సంబంధిత విభాగాలను ఆదేశించినట్లు, త్వరితగతిన దీనిపై కార్యాచరణ చేపడతామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. పెద్దఅంబర్ పేట్ మునిసిపాలిటీ పరిధిలో ఇటీవల వేగంగా అభివృద్ధి చెందిన 100కి పైగా కాలనీలకు విజయవాడ నేషనల్ ఎక్స్‌ప్రెస్ హైవే వలన రహదారి దాటడం ప్రజలకు ప్రమాదంగా మారిందని ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, మహిళలు రహదారి దాటే విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి రెండు ఎలివేటర్ పాదచారుల వంతెనలు నిర్మించాలన్న ఎంపీ విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్వీకరించింది. ఈ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కావాలని ప్రజలు ఆశిస్తూ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఒకే కుటుంబంలో... 11మంది మరణించడం దురదృష్టకరం

### మృతుల సంతాప సభలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించిన ఎంపీ ఈటల కొండా విశ్వేశ్వర్ రెడ్డి,తోకల శ్రీనివాసరెడ్డి



**రాజేంద్రనగర్, మే 20(నిఘా న్యూస్):** పాతబస్తీలోని గుల్జార్ హౌస్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక కుటుంబానికి చెందిన 11 మంది మృతి చెందడం దురదృష్టకరమని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సర్కిల్ పరిధిలోని శివరాంపల్లిలోని ఎస్ఎంసి కన్వెన్షన్ హాలులో మృతుల సంతాప సభను కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యాన్ని చెప్పారు. ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ తమకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ శంషాబాద్ మండలాల బిజెపి నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం



**అంబర్ పేట మే 20 (నిఘా న్యూస్)** ఇంటి నుంచి బయటకు వెళ్లిన మైనర్ బాలిక కనిపించకుండా పోయిన సంఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ నరేష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గోల్నాక వెంకటేశ్వర నగర్‌కు చెందిన ధరం పాల్, వరలక్ష్మి దంపతుల కుమార్తె ఆగా తనుషా(16) మంగళవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో తల్లి వరలక్ష్మి కాచిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసిన కాచిగూడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్

- కేంద్ర ప్రభుత్వ పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా నీరుగారుస్తున్నారు
- కేంద్రమంత్రికి ఫిర్యాదు చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్



**న్యూఢిల్లీ, మే 28 (నిఘా న్యూస్):** ఫెడరల్ స్ఫూర్తి గురించి పదేపదే మాట్లాడే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ పథకాలకు కావాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా, పేర్లు మార్చుకుంటూ, పథకాల అమలులో నీరు కారుస్తున్న వైనాన్ని ,తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు కాకుండా కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ద్రోహం చేస్తున్న విషయాన్ని కూడా వివరించారు .కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ని నార్త్ బ్లాకు కార్యాలయంలో కలిసి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ మంగళ వారం అనేక అంశాలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ఆవాస్ యోజన ,ఫసల్ బీమా యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం కుసుమ యోజన, స్థానిక సంస్థలకి, గ్రామపంచాయతీలకి ,పురపాలక సంఘాలకు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సంఘం నుంచి విడుదలైన నిధుల వ్యవహారం విషయంలో కూడా ఏమి చేస్తున్నారు అన్న వివరాలను తెలియపరచడం జరిగింది.

ఆర్థిక పరిస్థితి రోజురోజుకూ దిగజారి పోతుందని ఎఫ్ ఆర్ బి ఎం లిమిట్స్ దాటింది అని కొత్త అప్పు పుట్టే పరిస్థితి లేదని, అప్పుల కోసం వివాదాస్పదంలో ఉన్న ప్రభుత్వ భూములను తాకట్టు పెట్టి జాతీయ బ్యాంకులపై ఒత్తిడి తీసుకొచ్చి రుణాలను పొందటానికి ప్రయత్నం చేస్తున్నటు వంటి అంశాన్ని కూడా వివరించారు ,భూముల అమ్మకం ,బీర్ల అమ్మకం తో ఖజానా నింపాలని చూస్తున్నాడని వారికి వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చేయని ప్రభుత్వాల పట్ల కేంద్రం కఠినంగా వ్యవహరించే విధంగా చర్యలు గైకొనాలని ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

## వినియోగదారుల చైతన్యంతో మోసాలను అరికట్టవచ్చు

### ఘనంగా ప్రపంచ కొలతలు తూనికల దినోత్సవం



**తిరుపతి, మే 20(నిఘా న్యూస్):** ప్రపంచ కొలతలు, తూనికల దినోత్సవం సందర్భంగా పరివర్తన సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు పి.అమర్నాథ్ వినియోగదారులకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల రక్షణే ప్రపంచ లీగల్ మెట్రాలజీ దినోత్సవం ధ్వేయం, పి అమర్నాథ్ ( జిల్లా మెంబరు - కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్). మగళవారం తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తుమ్మలగుంట నందు ప్రపంచ కొలతలు మరియు తూనికల దినోత్సవం - 2025, పురస్కరించుకొని డిఎన్టి సంఘాల సభ్యులతో అవగాహన సమావేశం తిరుపతి జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అండ్ పరివర్తన సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని పరివర్తన సేవా సంస్థ అధ్యక్షుల జిల్లా మెంబర్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్, పి.అమర్నాథ్ తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రధాన వక్తగా మాట్లాడుతూ సమాజంలో గర్భస్థ శిశువు నుండి వృద్ధాప్యంలో ఉన్న ప్రతి వ్యక్తి తమ జీవితంలో వినియోగదారుడే నని కాబట్టి ప్రతి వినియోగదారుడు తమ కుటుంబ అవసరాల కోసం కొనుగోలు చేసే ప్రతి వస్తువులను నాణ్యత, పరిమాణము, వస్తువులను వాడకం గడువు తేదీ, సంవత్సరము తప్పనిసరిగా పరిశీలించి తర్వాతనే కొనుగోలు చేయాలని మహిళలకు ఆయన సూచించారు. అలాగే డిఎన్టి సంఘాల సభ్యులు పిల్లలు, యువత పేపర్లు,సెల్ ఫోన్లు, కరపత్రాలు, ఇతర ప్రసార మాధ్యమాల ద్వారా వినియోగదాల చట్టాలు హక్కుల పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని ఆయన తెలియజేశారు. అలాగే వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం - 2019 ప్రకారం, వినియోగదారులు కొలతలు తూనికలు 2009 ప్రకారం ప్రతి వినియోగదారుడు కొనుగోలు చేసిన ప్రతి 200 రూపాయల పైబడిన వస్తువుకు షాపు నుండి ఖచ్చితంగా బిల్లు అడిగి తీసుకోవాలి అలా తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో సంభవించే వస్తువు నాణ్యత లోపం, పరిమాణ లోపం ఉన్నట్లయితే వెంటనే వినియోగదారుడు షాప్ కు వెళ్లి తిరిగి కొత్త వస్తువులు పొందే అవకాశం ఈ చట్టం కల్పించింది, అలా ఇవ్వని షాప్ యజమానిపై జిల్లా పరిధిలో ఉన్న జిల్లా వినియోగదారం ఫోరంలో ఫిర్యాదు చేసి ఉచిత న్యాయ సర్వీసులు పొందటంతో పాటు నష్టపరిహారం రూపంలో లబ్ది కూడా అధిక మొత్తంలో వినియోగదారునికి చెల్లించే విధంగా ఈ చట్టం రూపొందించబడింది. కాబట్టి ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు మండల స్థాయిలో డిప్యూటీ తహసీల్దారును, మండల వినియోగదారుల సమాచార కేంద్రాన్ని, జిల్లాస్థాయిలో డీఎస్వోను, జిల్లా కన్స్యూమర్ కౌన్సిల్ ను, జిల్లా వినియోగదారుల ఫోరం ద్వారా వినియోగదారు రక్షణ పొందవచ్చని ఆయన మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గౌతమ్ బుద్ధ డిఎన్టి సంఘం, శ్రీ సావిత్రిబాయి పూలే డిఎన్టి సంఘం లీడర్లు, సీసీపీస్ డిల్లెమ్మ, కన్నమ్మ, సుకన్య, సరోజమ్మ, ఉష, లక్ష్మీప్రసన్న పరివర్తన సర్వీస్ సొసైటీ డిసిపి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

- ఆదివాసీల హక్కులను ఎగిరేసుకుపోతున్న లంబాడీలు
- మహా గర్జన సభలో ఆదివాసి హక్కుల సమితి డిమాండ్



**ఇల్లందు, మే 20 (నిఘా న్యూస్):** ఇల్లందులో తుడుం దెబ్బ (ఏ ఈ డబ్ల్యూ సి ఏ ) ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో చలో ఇల్లందు ఆదివాసి మహా గర్జన సభను జెకె సింగరేణి గ్రౌండ్ నందు నిర్వహించారు, ఉద్యోగ,విద్యార్థి, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన తుడుం దెబ్బ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణకు వలసవాదులుగా వచ్చిన లంబాడీలు ఎస్టీలుగా మారి ఆదివాసి విద్య, ఉద్యోగ హక్కులను కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. 75 సంవత్సరాల స్వాతంత్రంలో ఆదివాసులకు ఒరిగింది ఏమీ లేకపోగా, మనలో మనం ఐక్యత కోల్పోతూ మనకందాల్సిన ఫలాలు అందకుండా పోతున్నాయంటూ ఆగ్రహించారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా కో కన్వీనర్ కల్తీ సత్యనారాయణ, ఏ ఈ డబ్ల్యూ సి ఏ నాయకులు జోగ రాంబ్రహ్మం, బుగ్గ రామనాథం, చాట్ల శ్రీను, పోలెబోయిన వెంకటేశ్వర్లు, మెట్ల పాపయ్య, గెడ్డం జనార్ధన్, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగ్గల రామస్వామి, జార కృష్ణ, పోలెబోయిన రామ నరసయ్య, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు పట్టుబడిన 856కిలోల గంజాయి దగ్ధం

### సుమారు నాలుగు కోట్ల విలువైన గంజాయి ధ్వంసం




**వరంగల్, మే 20 (నిఘా న్యూస్):** తెలంగాణ యాంటీ నార్కోటిక్ విభాగం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 19 కేసుల్లో పోలీసులకు పట్టుబడిన సుమారు 4కోట్ల 28 లక్షల 27వేల రూపాయల విలువ గల 846 కిలోల 550 గ్రాముల గంజాయిని అమ్మవారి పేటలోని కాకతీయ మెడికల్ క్లీన్ సర్వీస్‌లో డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్‌తో పాటు అడిషనల్ డీసీపీ రవి, ఏసీపీ డేవిడ్ రాజు సమక్షంలో గంజాయిని దగ్ధం చేశారు.



## సఫిల్ గూడ చెరువులో... అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### లేనిపక్షంలో నిరాహార దీక్ష చేస్తా : కార్పొరేటర్ శ్రవణ్

**మల్కాజిగిరి, మే 20 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సఫిల్ గూడ చెరువులో గుర్రపు డెక్క తీసివేత, అభివృద్ధి పనులు త్వరలో పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. మంగళవారం ఆయన, మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజును కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ చెరువులో తీస్తున్న గుర్రపు డెక్కను తొలగించడానికి రాంకీ వాహనాలు సైతం రావట్లేదని తెలిపారు. వాటర్ వర్క్స్ వారితో కలిసి చెరువులోకి మురికి నీరు రాకుండా చూడాలని కోరారు. ఒక వేళ ఈ పనులు చేయని పక్షంలో తాను త్వరలో నిరాహార దీక్ష చేపడతానని కార్పొరేటర్ శ్రవణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విజయకుమార్, నాయకులు జోగు వెంకటేష్, స్పైడర్ శ్రీనివాస్, నరేందర్, వీరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను నమ్ముకున్నోళ్లకు ఫలితం దక్కడం లేదు

### రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ఎం.రమేష్ మహారాజ్



**తాండూరు, మే 20 (నిఘా న్యూస్):** తాండూరు నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి జండా మోసిన వారికి సముచిత స్థానం దక్కడం లేదని రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ఎం రమేష్ మహారాజ్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు టి రామ్మోహన్ రెడ్డి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలను విస్మరించారని వెల్లడించారు. టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో ఎన్నికల ముందు చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సైతం బహిరంగంగానే తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కొత్త కాంగ్రెస్ పాత కాంగ్రెస్ అని కాకుండా అందరికీ సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు భరోసా కల్పించారు.

## పోతుగల్‌లో పూర్తయిన ధాన్యం కొనుగోలు



**ముస్తాబాద్, మే 20 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో శ్రీ సాయి వీవో మహిళా సంఘం (ఐకెపి) ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సంపూర్ణంగా పూర్తయింది. దాదాపు 20 వేల 872 క్వింటాళ్ల 20 కిలోల ధాన్యం రైతుల నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఐకెపి నిర్వాహకులు తెలియజేశారు. ఇందుకు సహకరించిన మార్కెట్ కమిటీ యాజమాన్యం హమాలీలు రైతులకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే మాపై నమ్మకంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళలకు కేటాయించి అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు గీస లావణ్య, సి ఏ సరిత, బి కే మాచర్ల శ్రీనివాస్, ఏటీఎం దేవరాజ్, సీసీ శోభన్,హమాలీ కార్మికులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బెదిరింపులతో...

# ఆత్మహత్యకు ప్రయత్నించిన పంచాయితీ సెక్రటరీ

- విచారణ చేపట్టిన డిఎస్పి విద్య
- తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాధికారుల ఒత్తిడి




**బిక్కవోలు, 20 మే (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం కాపవరం సర్పంచ్ సత్యం శెట్టి వెంకటరమణ ఆగడాలకు కాపవరం పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి ఆత్మహత్యాయత్నం గావించారు. దీనికి సంబంధించి ఆమె తన ఆత్మ హత్యకు గల కారణాలను తెలుపుతూ నేను కాపవరం సెక్రటరీగా పంచాయతీ ఆఫీస్ నందు 9 నెలల నుండి నా విధులు నిర్వహిస్తున్నానని ఈనెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు నేను బిక్కవోలు మండలం ఆఫీసు దగ్గర సిటిజన్ టాబ్లెట్లు తీసుకున్నానని ఈ టాబ్లెట్లు తీసుకోవడానికి ముందు ఉదయం 9:30 గంటలకు నేను నా మొబైల్ ఫోన్ నుండి కాపవరం సర్పంచ్ సత్యం శెట్టి వెంకటరమణ ఫోన్లో మాట్లాడగా నాతో దుర్భాషలాడి అవమానపరిచినారని ఈయన వైఎస్ఆర్సిపి పార్టీకి చెందినవారు కాపవరం సచివాలయం వెల్నెస్ సెంటర్కు కిటికీలు గుమ్మాలు వేయించినారని దీని నిమిత్తం ఆయన1,63,759 రూపాయలు ఖర్చు చేశారని ఈ బిల్లును 15వ ఆర్థిక సంఘం ద్వార పెట్టమని నన్ను బెదిరిస్తున్నారని కానీ ఈ సంఘం ద్వారా పెట్టడానికి కుదరదు అని చెప్పినా నన్ను ఒత్తిడికి గురి చేస్తున్నారని పంచాయతీకి సంబంధించి ఏ తీర్మానాలు అడిగినా నిరాకరిస్తూ అవమానపరుస్తున్నారని . నేను పెట్టమని బిల్లు పెట్టకపోతే నేను ఏ తీర్మానం మీద సంతకం పెట్టనని నన్ను తిట్టుచున్నారని కాపవరం గ్రామం పరిధి ప్రభుత్వ భూమిలో సర్పంచ్ తమ్ముడు సత్యంశెట్టి సాయిబాబా అక్రమంగా ఆక్రమించి గేదల షెడ్డు వేసుకుని ఉన్నారు. ఆ షెడ్ ను తొలగించమని కోర్టు నుండి నోటీసులు జారీ చేసిన గాని ఆ షెడ్డులు తొలగించలేదని అంతేకాక ఈ షెడ్డును తొలగించమన్నందుకు నన్ను బెదిరించి చున్నారని వెల్లడించారు. అదేవిధంగా రైతులు ఉపాధి హామీ పథకం నిమిత్తం చెరువులో మట్టిని త్రవ్వి గట్టు వేసుకునుటకు గాను అధికార పార్టీ దగ్గర నుండి రైతులు అందరూ పర్మిషన్ తీసుకుని లెటర్ నా దగ్గరకు రాగా ఈ లెటర్ ను కాపవరం సర్పంచ్ కి పంపించగా ఆయన తిరస్కరించి నువ్వు ఎందుకు తొందరపడు తున్నావ్ అంటూ హేళనగా మాట్లాడుతున్నారని వివరించారు. నామీద ద్వేషంతో పంచాయితీ ఆఫీస్ స్వీపర్లుకు టైంకి జీతం ఇవ్వకపోవడంతో స్వీపర్లు నేను సెక్రెటరీ అని మర్యాద లేకుండా దురుసుగా మాట్లాడుచున్నారని పిటిషన్ ద్వారా గత నెల 28వ తేదీన నా మీద ఫిర్యాదులు వచ్చాయని అందుకుగాను నేను ఈ నెల 12 వ తేదీన మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు వెళ్లి అడిగిన బిల్లు మీద సంతకం పెడతాం కుదరదు అని దురుసుగా సమాధానం చెప్పారని ఆవేదన వ్యక్తపరిచారు. నాకు టీఆర్ఎస్ పిటిషన్ డిఎల్పిఓ ఆఫీస్ నుండి సిఫార్సులు వస్తున్నాయి.

నేను పిజిఆర్ఎస్ పిటిషన్ ప్లీజ్ చేయడానికి ఆయన దగ్గరికి వెళ్లి ఫోటో దిగమంటే ఎందుకు ఫోటో దిగాలి అని నాతో వచ్చిన గొల్లపల్లి రాజేష్ ని కూడా దుర్భాషలాడి నన్ను మాటిమాటికి ఏదో విషయం మీద అవమాన పరుస్తున్నారని . నన్ను, రాజేష్ ని కూడా బూతులు తిట్టిచున్నారని పదేపదే ఏదో విషయం మీద నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విలపించారు. ఆయన చేస్తున్న అవమానాలు భరించలేక వేమగిరి సెంటర్లో సిటిజన్ టాబ్లెట్లు తీసుకుని బిక్కవోలు ఎండిఓ ఆఫీస్ పక్క రూమ్లో 10 టాబ్లెట్లు మింగినాని అంతట నా భర్తకి ఎండిఓ ఆఫీస్ స్టాఫ్ వారు ఫోన్ చేయగా నా భర్త నన్ను బండిమీద కూర్చోబెట్టి ఆసుపత్రికి వచ్చి జాయిన్ చేసినట్టు వచ్చిన ఫిర్యాదు మేరకు బిక్కవోలు ఎస్సై వి రవిచంద్ర కేసు నమోదు చేయగా ఈస్ట్ జోన్ డిఎస్పి విద్య విచారణ చేపట్టారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com